ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

బుధవారం 01-07-2026 పేజీలు : 16


## కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక...



కలెక్టర్ పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నిక ప్రక్రియ..

ఎక్స్ అఫిషియో ఓటును వినియోగించుకున్న ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి..

9 పేజీలో...

## భూపాలపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో

# సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎంఆర్ఐ యంత్రం ప్రారంభం

భూపాలపల్లి జిల్లా జూన్ 30 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్ర లో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంతో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం లాంఛనంగా ప్రారంభించగానే జిల్లా ఆసుపత్రిలో హర్షధ్వానాలు మిన్నంటాయి. నీలం రంగు బెలూన్లతో అలంకరించిన ఎంఆర్ఐ కేంద్రం పండుగ వాతావరణాన్ని తలపించింది.



5 పేజీలో...

## రెండు రోజుల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలి

- ఓటర్లకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

14 పేజీలో...

## హామీల అమల్లో కాంగ్రెస్ ఫెయిల్

# హరీశ్‌రావు ఫైర్

14 పేజీలో...

- వాసవి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల సమావేశం, కాంగ్రెస్‌పై విమర్శల వర్షం
- రైతు రుణమాఫీ, భరోసా, బోనస్‌లపై కాంగ్రెస్ మాట తప్పిందని మండిపాటు
- రైతు ఆశీర్వాద సభను వంచన సభగా అభివర్ణించిన మాజీ మంత్రి
- పాలమూరులో 14 స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందని హరీశ్‌రావు ధీమా
- ఎస్ఐఆర్, సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు దిశానిర్దేశం



## అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

2 పేజీలో...

## తప్పిపోయిన మహిళను కుటుంబానికి చేర్చిన పేట్ బషీరాబాద్ పోలీసులు

- మతిస్థిమితం లేక తిరుగుతున్న మహిళను గుర్తించిన స్థానికులు
- ఆశ్రమంలో చికిత్స అనంతరం వెల్లడైన అసలు వివరాలు
- భర్తను గుర్తించి సురక్షితంగా అప్పగించిన పోలీసులు
- పోలీసుల మానవత్వానికి కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు

కుత్బుల్లాపూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి తప్పిపోయిన ఓ మహిళను గుర్తించి, ఆమెకు చికిత్స అందించి చివరకు కుటుంబ సభ్యులను గుర్తించి అప్పగించడం ద్వారా పేట్ బషీరాబాద్ పోలీసులు తమ మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు.



11 పేజీలో...

## యూరియా యాప్‌తో

# రైతులకు చుక్కలు..?

2 పేజీలో...

# పరకాల పట్టణం గుండానే జాతీయ రహదారిని నిర్మించాలి

## - బిఆర్ఎస్ నాయకుడు ఇంగిలి వీరేష్ రావు డిమాండ్



పరకాల (విజన్ ఆంధ్ర జూన్ 30) : హన్మకొండ జిల్లా గూడెప్పాడు నుంచి భూపాలపల్లి వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి 353జ ని పరకాల పట్టణం గుండానే నిర్మించాలని, బైపాస్ ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని బిఆర్ఎస్ నాయకుడు ఇంగిలి వీరేష్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, బైపాస్ రోడ్డు నిర్మాణం వల్ల పరకాల పట్టణ ప్రజలు, స్థానిక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరేష్ రావు మాట్లాడుతూ.. జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమయంలో పరకాల పట్టణానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ఆ గాయం నుంచి పట్టణం ఇంకా కోలుకోకముందే ఇప్పుడు బైపాస్ రోడ్డు పేరిట మరో పెద్ద దెబ్బ కొట్టడం సమంజసం కాదన్నారు. ఇప్పటికే సరైన వ్యాపారాలు లేక, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న స్థానిక వర్తకులు, బైపాస్ వస్తే పూర్తిగా రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. పట్టణం వెలుపలి నుంచి జాతీయ రహదారిని మళ్లిస్తే పరకాల రూపురేఖలు మారిపోయి, భవిష్యత్తులో పట్టణం వెలవెలబోవడం ఖాయమని ఆయన హెచ్చరించారు. పట్టణ ప్రయోజనాలను, వందలాది వ్యాపార కుటుంబాల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని హైవేను పట్టణం మీదుగానే విస్తరించాలని, అవసరమైతే ఇందుకు తగిన ప్రత్యామ్నాయాలు అన్వేషించాలని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు, వ్యాపారుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వీరేష్ రావు స్పష్టం చేశారు.

# గ్రామాభివృద్ధికి 9 థీమ్స్‌తో సమగ్ర ప్రణాళిక

## - టేకులపల్లి గ్రామసభలో కీలక నిర్ణయాలు



టేకులపల్లి, జూన్ 30(విజన్ ఆంధ్ర) : గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా టేకులపల్లి గ్రామపంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ బోడా బాలు నాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన తొమ్మిది ప్రధాన అభివృద్ధి థీమ్స్ ఆధారంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. గ్రామాన్ని పేదరిక రహితంగా తీర్చిదిద్దడం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, బాలల విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత కల్పించడం, తాగునీరు--సాగునీటి వనరులను అభివృద్ధి చేయడం, పచ్చదనం--పరిశుభ్రతను పెంపొందించడం, రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, సామాజిక భద్రత, సుపరిపాలన, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై గ్రామసభలో తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోడా బాలు నాయక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సూచనలు, స్థానిక అవసరాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తామని, ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి టేకులపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ అనంతల వసంత, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలు వెల్లడించారు.

# అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

బెల్లంపల్లి, జూన్ 30 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదం . చైర్‌పర్సన్ దావా స్వాతి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఎజెండాలోని 10 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. పట్టణ అభివృద్ధి పనుల నాణ్యత పరిశీలనకు క్వాలిటీ చెకింగ్ ల్యాబ్ నియామకం, డంపింగ్ యార్డులో విద్యుత్ సౌకర్యాల ఏర్పాటు, రోడ్లపై గుంతల పూడిక, పారిశుద్ధ్యం, తాగునీటి నిర్వహణ కోసం జేసీబీ అద్దె, కొత్త వీధి దీపాల ఏర్పాటు, ప్రమాదకర చెట్ల కొమ్మల తొలగింపునకు ట్రీ కటింగ్ మెషిన్ కొనుగోలు వంటి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు.

అదేవిధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఫ్లైఓవర్‌పై వాల్ పెయింటింగ్స్, మొక్కల నాటడం, ఇంజినీరింగ్ విభాగం చాంబర్ మరమ్మత్తులు, 8, 17, 34వ వార్డుల్లో సీసీ డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సత్యనారాయణ, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, డీఈ సుమతి, ఏఈ నిఖిల్‌తో, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌తో

# రైతులకు చుక్కలు..?

- స్మార్ట్‌ఫోన్ లేక బుకింగ్ చేయలేక రైతుల అవస్థలు..!
- పట్టా సమస్యలతో యూరియాకు దూరమవుతున్న సాగుదారులు..!
- చేతిలో భూమి.. రికార్డుల్లో లేక ఎరువులకు నోచని రైతులు...!
- టేకులపల్లి మండలంలో యూరియా యాప్‌పై రైతుల అసంతృప్తి..!
- పంటల కోసం పరుగులు.. యూరియా కోసం నిరీక్షణ...!
- ఆఫ్‌లైన్‌లోనూ యూరియా పంపిణీ చేయాలని రైతుల డిమాండ్..!



టేకులపల్లి, జూన్ 30 (విజన్ ఆంధ్ర) : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సకాలంలో యూరియా అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ టేకులపల్లి మండల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు ఊపందుకున్న సమయంలో యాప్ ద్వారా మాత్రమే బుకింగ్ తప్పనిసరి చేయడంతో చాలామంది రైతులు యూరియా పొందలేక ఆందోళన చెందుతున్నారు. మండలంలోని అనేక గ్రామాల్లో ఇప్పటికీ పలువురు రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్‌లు లేవు. సాధారణ ఫోన్‌లు మాత్రమే ఉపయోగిస్తున్న రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకునే అవకాశం లేక ఎరువుల కోసం ఇతరులపై ఆధారపడాల్సి వస్తోందని చెబుతున్నారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న రైతుల్లోనూ వృద్ధులకు యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు, భూమి ఉన్నప్పటికీ పట్టాదారు పాస్‌బుక్ లేని రైతులు యాప్‌లో నమోదు కాకపోవడంతో యూరియా పొందలేకపోతున్నారు. కొందరు రైతులకు కొంత భూమికే పట్టా ఉండగా, మిగిలిన భూమి సాగు చేస్తున్నప్పటికీ రికార్డుల్లో నమోదు లేకపోవడంతో ఆ భూమికి అవసరమైన యూరియా అందడం లేదని రైతులు వాపోతున్నారు. యాప్‌లో ఓటీపీ ఆలస్యం, సర్వర్ సమస్యలు, బుకింగ్ ప్రక్రియ పూర్తికాకపోవడం వంటి సాంకేతిక సమస్యలు కూడా రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఎరువుల కోసం గంటల తరబడి ప్రయత్నించినా బుకింగ్ పూర్తి కావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఖరీఫ్ సీజన్‌లో పత్తి, వరి, మిర్చి తదితర పంటలకు యూరియా అత్యంత అవసరమని, ఎరువుల పంపిణీలో ఆలస్యం జరిగితే పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు.

### స్మార్ట్‌ఫోన్ లేక బుకింగ్ కష్టమే..!

టేకులపల్లి మండలంలోని చాలా గ్రామాల్లో ఇప్పటికీ చిన్న, సన్నకారు రైతులు సాధారణ మొబైల్ ఫోన్‌లనే ఉపయోగిస్తున్నారు. యాప్ ద్వారా బుకింగ్ చేయాలంటే స్మార్ట్‌ఫోన్ తప్పనిసరి కావడంతో వారు ఇతరుల సహాయం తీసుకోవాల్సి వస్తోంది. స్మార్ట్‌ఫోన్ ఉన్నా యాప్ వినియోగంపై అవగాహన లేక చాలామంది వృద్ధ రైతులు బుకింగ్ చేయలేకపోతున్నారు.

### పట్టా లేకపోతే యూరియా దొరకదా..?

చాలామంది రైతులు ఏళ్లుగా సాగు చేస్తున్న భూములకు పూర్తి స్థాయిలో పట్టాలు లేవు. కొందరికి కొంత భూమికే పట్టా ఉండగా, మిగిలిన భూమి రికార్డుల్లో నమోదు కాలేదు. దీంతో యాప్‌లో పూర్తి విస్తీర్ణం నమోదు కాక అవసరమైన మేరకు యూరియా లభించడం లేదని రైతులు వాపోతున్నారు. నిజంగా సాగు చేస్తున్న రైతులు కేవలం రికార్డుల సమస్యల కారణంగా నష్టపోతున్నారని అంటున్నారు.

### - యూరియా యాప్ తొలగించాలి: రైతుల డిమాండ్

వ్యవసాయ పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా యూరియా బుకింగ్ యాప్‌ను వెంటనే రద్దు చేసి, రైతులకు నేరుగా యూరియా అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

యూరియా బుకింగ్ కోసం యాప్‌ను తప్పనిసరి చేయడం వల్ల సర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాలు, బుకింగ్ ఆలస్యం వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సమయానికి ఎరువులు అందక వ్యవసాయ పనులు దెబ్బతింటున్నాయని తెలిపారు. రైతులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో నేరుగా యూరియా విక్రయాలు నిర్వహించాలని, అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని యూరియా యాప్‌ను తొలగించి, సరళమైన విధానంలో ఎరువులు పంపిణీ చేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పెద్దమ్మగుడి నూతన ఈ.ఓగా ఎ. విజయకుమార్..



పాల్వంచ ప్రతినిధి జూన్ 30(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ లోని జగన్నాధపురం పెద్దమ్మ గుడి నూతన ఈవో గా ఏ విజయ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు.

దేవాదాయశాఖ, హైద్రాబాద్ వారి,ఉత్తర్వుల ప్రకారం శ్రీ భద్రకాళి దేవస్థానం, వరంగల్ నందు సూపరింటెండెంట్గా విధులు నిర్వర్తించుచున్న, అద్దెంకి విజయ కుమార్ పదన్నోతిపై మంగళవారం రోజున, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-1 గా బాధ్యతలు స్వీకరించారు.

ముందుగా ఆలయ అర్చకులు మరియు సిబ్బంది స్వాగతం పలికి దేవాలయంలో పూజలు జరిపిన పిదప,అర్చకులు నూతన కార్యనిర్వహణాధికారి ఎ.విజయ్కుమార్ కు వేదాశీర్వచనం గావించారు.

# హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**➔పాత కక్షలే హత్యకు కారణం**

మందమర్రి,జూన్ 30 (విజన్ ఆంధ్ర) : పాత కక్షలే హత్యకు దారి తీసినట్లుగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్వ రమేష్ తెలిపారు. మంగళవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బొక్కల గుట్ట గ్రామానికి చెందిన గజ్జి వెంకటేష్ (40) (స్వామి) నీ వరుసకు బంధువైన ఒడ్డేపల్లి రాజ్ కుమార్ (కుమార్) పాత కక్షల కారణంతో ఆదివారం రాత్రి సిమెంట్ బండరాయితో దాడి చేసి హత్యకు పాల్పడ్డారు. మృతుడి భార్య గజ్జి మమత (లావణ్య) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి హత్య చేసిన రాజ్ కుమార్ కోసం గాలిస్తున్న క్రమంలో సోమవారం సాయంత్రం కుర్మాపల్లి సమీపంలోని శ్రీరామ కాలనీ వద్ద అరెస్టు చేసినట్లు సీఐ చెప్పారు. చార్జ్ షీట్ తో పాటు హత్య చేసిన రాజ్ కుమార్ ను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులు నిరుపేదలకు వరం

## నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ అన్నారు మంగళవారం మిగతా వెల్లి గ్రామానికి చెందిన హనీషా కు 50 వేల రూపాయలు కటికే నాగమణికు 47 47 వేల రూపాయలు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితులు ఇబ్బందులు నివారించే దిశగా సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అందజేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సఫూర అమీర్ వార్డు సభ్యులు నాగరాజు చంద్రయ్య రమేష్ చెన్నయ్య రాము రిజ్వాన బేగం మంజుల నాయకులు దిద్దుల జంగయ్య ముత్యాలు మల్లేష్ కాజా పాషా షాబుద్దీన్ భాస్కర్ సిద్దా చారి శివ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సోనాల నుండి దేశాయ్ బీడీ కంపెనీని తరలించవద్దు



బోథ్, జూన్ 30. (విజన్ ఆంధ్ర) : సోనాల మండల కేంద్రం నుండి దేశాయ్ బీడీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ను తరలించే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలనీ కాంగ్రెస్ పార్టీ యువ నేత తుల అరుణ్ కుమార్ జిల్లా కలెక్టర్ ను కోరారు.

ఆదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రంలో గత 45 సంవత్సరాలుగా విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న దేశాయ్ బీడీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని ఇతర ప్రాంతానికి తరలించాలనే ప్రతిపాదనను వెంటనే నిలిపివేసి, కంపెనీ కార్యకలాపాలను సోనాల మండల కేంద్రంలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు మంగళవారం తుల అరుణ్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాయ్ బీడీ కంపెనీ సోనాల మండల ప్రజల జీవనోపాధికి నాలుగు దశాబ్దాలకుపైగా అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఈ సంస్థలో 60 మంది ఉద్యోగులు నేరుగా పనిచేస్తుండగా, సోనాల మండలం మరియు పరిసర గ్రామాలకు చెందిన సుమారు 1,200 మంది ఈపీఎఫ్ నమోదు కలిగిన బీడీ కార్మికులు ఈ కార్యాలయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. కంపెనీని ఇతర ప్రాంతానికి తరలిస్తే వేలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, ముఖ్యంగా మహిళా బీడీ కార్మికులు, వృద్ధులు, పేద కుటుంబాలకు ప్రయాణ భారం, సమయ నష్టం, ఆర్థిక ఇబ్బందులు మరింత పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల సోనాల మండలంలో ఉపాధి అవకాశాలు తగ్గడంతో పాటు స్థానిక వ్యాపారాలు, చిన్నచిన్న ఉపాధి రంగాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతాయని అన్నారు.

సోనాల మండల కేంద్రంలో దేశాయ్ బీడీ కంపెనీ కొనసాగడం వల్ల స్థానిక ప్రజలకు ఉపాధి మాత్రమే కాకుండా పరిపాలనా సేవలు కూడా సులభంగా అందుతున్నాయని తెలిపారు. కార్యాలయాన్ని తరలించడం వల్ల కార్మికులు ప్రతి చిన్న పనికైనా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడి, అదనపు ఖర్చులు భరించాల్సి వస్తుందని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని దేశాయ్ బీడీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ను సోనాల మండల కేంద్రం నుండి ఇతర ప్రాంతానికి తరలించే ప్రతిపాదనను రద్దు చేసి, సంస్థ కార్యకలాపాలను సోనాలలోనే శాశ్వతంగా కొనసాగించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, సామాజిక సంస్థలు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీ రాజకీయాలకు అతీతంగా స్పందించి, సోనాల మండల ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థుల ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**➔కొత్త జీవోలను రద్దు చేసి, పాత విధానంలోనే ఫీజ్ రీయింబర్స్మెంట్ అమలు చేయాలి**

**➔తాండూర్ ఆర్డీవో కార్యాలయం ముట్టడించిన బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు**

**➔ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తాం**

**➔బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్**



తాండూరు, జున్ 30 (విజన్ ఆంధ్ర) విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్లు 7, 8, 9ను వెంటనే రద్దు చేసి, పాత విధానంలోనే ఫీజ్ రీయింబర్స్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ సంఘం తాండూర్ నియోజకవర్గ కన్వీనర్, జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్కుమార్ నేతృత్వంలో సోమవారం తాండూర్ ఆర్డీవో కార్యాలయాన్ని బీసీ సంఘం నాయకులు ముట్టడించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజ్కుమార్ మాట్లాడుతూ, 2008లో ఆర్. కృష్ణయ్య చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమల్లోకి వచ్చిందని, ఈ పథకం ద్వారా లక్షలాది మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు ఉన్నత విద్యను పూర్తి చేసి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని అన్నారు. అయితే 2021 నుంచి ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలు సకాలంలో విడుదల కాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి పెంచుతున్నాయని, దీంతో అనేక మంది విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓలు 7, 8, 9 ప్రకారం విద్యార్థులే ఫీజులు చెల్లించి, తర్వాత డీబీటీ ద్వారా డబ్బులు పొందాలనే విధానం పేద విద్యార్థులకు భారమవుతుందని, కాలేజీలకూ ఇబ్బందులు కలిగిస్తుందని అన్నారు. ఈ జీవోలను వెంటనే రద్దు చేసి, పాత విధానంలోనే నేరుగా కాలేజీలకు ఫీజ్ రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేసి, అవసరమైతే తాండూర్ నుంచి వేలాది మంది విద్యార్థులతో అసెంబ్లీ, ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాలు చేపడతామని రాజ్కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్, జిల్లా నాయకులు గద్దం వెంకటేష్, మహిళా ప్రతినిధులు అనిత, నరసమ్మ, మంజుల, జగదీశ్వరి, వీరమణి, మీడియా ఇన్చార్జ్ బసవరాజ్, మండల అధ్యక్షులు నరేందర్, బసంత్, బీసీ విద్యార్థి నాయకురాలు మంజుల, యువ నాయకులు జోసఫ్, రాము ముదిరాజ్, బంగారు నవీన్, మంతన్ గౌడ్ అశోక్, టైలర్ రమేష్, బీటీ సురేష్, పోచయ్య, చిన్న, వివిధ కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, బీసీ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలను సందర్శించిన స్టేట్ ఆడిటర్



ఏన్కూరు, జూన్ 30(విజన్ ఆంధ్ర): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను రాష్ట్ర విద్యా శాఖ నుండి ఏర్పాటుచేసిన సోషల్ ఆడిటర్ చైతన్య కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల వసతులు, వంటగది, తరగతి గదులు, త్రాగునీటి తదితర సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మాని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల వినియోగం ఆయన పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు వరకు ఈ తనిఖీలు ప్రతి పాఠశాలలో జరుగుతాయని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని మరింత పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి భూక్య లచ్చిరాం ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రిక, నిర్మల, చైతన్య, సత్యవతి, లత, నాగమణి, సదా కోన్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్యాతన్ పల్లిలో కౌన్సిల్ సమావేశం





మందమర్రి, జూన్ 30 (విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి,వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రవేశపెట్టిన రెండు అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపినట్లు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ స్వామి,ఆర్వో సతీష్,డిఈ సాయి కిరణ్,సీనియర్ అకౌంటెంట్ వీరన్న,టిపిబిఓ సాయి నికిల్,టిఎంసి శ్రీధర్ పాల్గొన్నారు.

# అమరుల స్థూపం స్థలాన్ని కాపాడాలని స్థానిక మంత్రిని కోరిన జేఏసీ నాయకులు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ అమరుల స్థూపం స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని అమరుల స్మృతి వనంను ఏర్పాటు చేసి అందులో సర్వాయి పాపన్న, గోనెల పాపన్న, బుచ్చవ్వ అదేవిధంగా అనభేరి ప్రభాకర్ రావుతో పాటుగా తెలంగాణ సాయుధ పోరాట యోధుల విగ్రహాలు వారి చరిత్రను, తెలంగాణ అమరుల స్థూపాన్ని, అమరుల చరిత్రను, ఈ ప్రాంత పోరాటయోధుల చరిత్రను తెలిపే విధంగా, క్రీడామైదానాన్ని, గద్దర్, బెల్లి లలిత కళాభారతిని, రానున్న విద్యార్థి లోకానికి ఉపయోగపడే విధంగా ఆడిటోరియం నిర్మించాలని కోరుతూ బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ భూమి పట్టాదారు హుస్నాబాద్ అమరుల స్థూపం అని,సర్వే నెంబర్ 1189, 275లలో ఉన్న సీలింగ్ భూమిపై విచారణ జరిపించి కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో హుస్నాబాద్ నియోజకవర్గం జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మా రెడ్డి, కో కన్వీనర్లు మేకల వీరన్న యాదవ్, ద్యాగల సారయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేష్,అయిలేని మల్లారెడ్డి, గూడ పద్మ, బి ఆర్ ఎస్ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు ఎండీ అన్వర్, చిత్తారి శ్రీనివాస్, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, బి ఎస్ పి నియోజకవర్గం ఇంచార్జి పశ్చిమట్ల రవీందర్ గౌడ్, లోకసత్తా జిల్లా బాధ్యులు మల్లిరెడ్డి మోహన్ రెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు విలసాగరం గోవర్ధన్,జేఏసీ నాయకులు పెట్టెం కుమారస్వామి,నాంపల్లి సమ్మయ్య, అబ్బరబోయిన రవి,అమరుల బంధు మిత్రుల సంఘం నాయకులు గజవెల్లి మురళి, సిపిఐ నాయకులు కోహెడ కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల ఆంజనేయులు, పొన్నాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యూత్ అధికార ప్రతినిధికి సన్మానం



మంగపేట విజన్ ఆంధ్ర జూన్ 30 : మంగపేట మండలం కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల సాయి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసుకొని ములుగు కాంగ్రెస్ పార్టీ యూత్ జిల్లా అధికార ప్రతినిధిగా ఎడ్ల నరేష్ ఎన్నిక కాగా మండల యూత్ సభ్యులు ఎడ్ల నరేష్ కు ఘన సన్మానం చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ యూత్ అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క యూత్ నాయకులు కుంజా సూర్య ఇస్సార్ ఖాన్ కు జిల్లా కాంగ్రెస్ అధిష్టానానికి సహకరించిన మండల కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదములు తెలుపుతూ కాంగ్రెస్ యూత్ పార్టీ బలోపేతం చేస్తానని పార్టీకి ఎల్లవేళలా కృతజ్ఞులుగా ఉంటానని పదవి అంటే అది రాజరికం కాదని ఒక బాధ్యత అని నన్ను నమ్మి ఆ బాధ్యత నాకు ఇచ్చినందుకు పార్టీ విలువలను పెంచుతానని ప్రజా ప్రభుత్వం పథకాలను ప్రజల్లో తీసుకెళ్తానని మీరు చేసిన ఈ చిరు సత్కారం నాకు బాధ్యత పత్రంగా భావిస్తున్నానని ఈ అవకాశం కల్పించి నన్ను ముందుకు నడపడానికి మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా నాకు తోడ్పాటుగా ఉండాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో జంగం భానుచందర్ కస్పా ముకుందం మల్యాల నరేష్ పుల్లూరి తిరుపతి మూగల చంటి బేత వెంకటేష్ భూక్యా కుమార్ బూర్గుల సతీష్ వావిలాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# తాటిగూడలో రూ.2.50 లక్షలతో బోర్‌వెల్.. తాగునీటి సౌకర్యం



బెల్లంపల్లి జూన్ 30 విజన్ఆంధ్ర కాసిపేట మండలం తాటిగూడ నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రూ. 2.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌ను మంగళవారం ప్రారంభించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక సహకారంతో ఈ నిధులు మంజూరైనట్లు సర్పంచ్ మడావి వెంకటేష్ తెలిపారు. పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలు, ప్రజాప్రతినిధులు, సిబ్బందికి తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ బోర్‌వెల్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామానికి మరిన్ని అభివృద్ధి నిధులు తీసుకువచ్చి రహదారులు, మురుగునీటి కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తమ్మినేడి విజయలక్ష్మి, వీవో అధ్యక్షురాలు మడావి లక్ష్మి, గ్రామస్తులు, యువకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా హబ్ గా " తెలంగాణ రాష్ట్రం " విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలి

## →ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 30, (విజన్ ఆంధ్ర) :రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని విద్యా హబ్ గా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో 10లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేసి మరో 10లక్షల సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తీగల తండా గ్రామంలో 7లక్షల 50వేల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభోత్సవం చేసి 10లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ప్రాంభించారు. అనంతరం రాజవరంలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో కోటి 92లక్షల 55వేలతో అదనపు తరగతి గదులు, టాయిలెట్స్, ప్రహరీ గోడ నిర్మాణం వంటి మౌలిక వసతులకు శంకుస్థాపన చేశారు. చిల్పూర్ మండలానికి సంబంధించిన 35మంది



ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 11లక్షల 34వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన చిల్పూర్, వేలేరు మండలాలలో కస్తూరిభా గాంధీ పాఠశాలలు ఉండాలని చిల్పూర్, వేలేరులకు కేజీబీవి పాఠశాలలను మంజూరు చేయించానని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని కేజీబీవిలు, మాడల్ స్కూల్లలో మౌలిక వసతులకు రెండు విడతల్లో 18కోట్ల 98లక్షలు మంజూరు చేసానని వెల్లడించారు. రెండున్నర ఏళ్లలో నియోజకవర్గంలోని కేజీబీవిలు, మాడల్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కళాశాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు దాదాపు 300కోట్ల నిధులను వెచ్చించినట్లు తెలిపారు. నెల రోజుల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ రాబోతుందని ప్రకటించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా 200కోట్లతో నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని స్పష్టం చేశారు. విద్యార్థుల పట్ల ప్రతేక శ్రద్ధ వహిస్తూ స్వంత బిడ్డలుగా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకొని కష్టపడి చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిరణ్ ప్రకాశ్, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సర్పంచులు రేణుక, సాంబరాజు, తహసీల్దార్, ఎంపిడివో, కేజీబీవి స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారంలో వివరాలు నింపి బీఎల్ఓలకు అందించాలి



కుల్కచర్ల, జూన్, 30(విజన్ ఆంధ్ర): ఎన్యుమరేషన్ ఫారంలో వివరాలు సక్రమంగా నింపి బీఎల్ఓలకు అందించాలని బీఎల్ఓ గిరి తెలిపారు. పటేల్ చెరువు తండాలో ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్యుమరేషన్ ఫారంలో సూచించిన విధంగా పూర్తి సమాచారం రాయాలన్నారు. అంతేకాకుండా ఎన్నికల కమీషన్ నూతన ఓటర్ల దరఖాస్తుకు అవకాశం కల్పించినట్లు వివరించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ జాబితా సవరణ ద్వారా తప్పులు సరి చేసుకునేందుకు వీలు కల్పించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది దశరథం, తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల ఓసీపీ వద్ద 'ఎయిమ్స్' సెక్యూరిటీ గార్డుల ఆందోళన!

**- కార్మిక లేబర్ చట్టాల ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్**

**- విధులను బహిష్కరించిన 150 మంది సెక్యూరిటీ సిబ్బంది**

**- 'ఏం చేసుకుంటారో చేసుకోండి' అంటూ ఎయిమ్స్ ఉన్నతాధికారి దబాయింపు**



మల్హర్, జూన్ 30 విజన్ ఆంధ్ర :భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి గనిలో విధులు నిర్వహిస్తున్న ఎయిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది మంగళవారం ఉదయం విధులు బహిష్కరించి ఆందోళన నిర్వహించారు. కార్మిక లేబర్ చట్టాలకు అనుగుణంగా తమ వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల కాలంలో కేవలం రూ.11 వేల అల్పాదాయంతో తాము కుటుంబాలను పోషించలేకపోతున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. గత 8 ఏళ్లుగా పనిచేస్తున్నా జీతాలు పెంచకపోగా.. ఇవ్వాల్సిన కాస్త జీతాన్ని కూడా నెల ఆఖరున ఇస్తున్నారని, ప్రశ్నిస్తే యాజమాన్యం వేధింపులకు గురిచేస్తోందని వాపోయారు. హక్కుల కోసం నిలదీసినందుకు కక్షసాధింపుగా 10 మందిని ఉద్యోగాల నుంచి తొలగించారని మండిపడ్డారు.బొగ్గు గని దుమ్ము, ధూళిలో పనిచేస్తున్నా తమకు కనీస రక్షణ కరువైందని, ఇటీవల ఈదురుగాలులకు సెక్యూరిటీ క్యాబిన్లు ఎగిరిపోయి ఇటీవల ఓ సెక్యూరిటీ గార్డుకు స్వల్ప గాయాలు అయిన పట్టించుకోలేదని వాపోయారు. వేతనాల పెంపు పై ఉన్నతాధికారికి ఫోన్ చేస్తే.. "మీరు ఆందోళన చేస్తే నాకేంటి? ఏం చేసుకుంటారో చేసుకోండి" అంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని దాదాపు 150 మంది భద్రతా సిబ్బంది తాడిచెర్ల ఓసీపీ వద్ద బైఠాయించారు. కార్మిక లేబర్ చట్టాలకు అనుగుణంగా తమ వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని సెక్యూరిటీ సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓసిపి లో విధులు నిర్వహిస్తున్న ఎయిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఇంచార్జి కార్యదర్శి రామకృష్ణ చేసిన సేవలు మరువలేనివి

**జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్**



జన్నారం, జూన్ 30 (విజన్ ఆంధ్ర) : కార్యదర్శి రామకృష్ణ రైతలకు చేసిన సేవలు మరువలేనివని జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్ అన్నారు. జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్చార్జి కార్యదర్శి పి.రామకృష్ణ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా మంగళవారం రోజున స్థానిక రైతు వే దికలో పదవి విరమణ కార్యక్రమం ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమానికి జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్ హాజరై ముందుగా రామకృష్ణ దంపతుల కు పూలా మాల వేసి శాలువతో ఘనంగా సన్మానిం చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రామకృష్ణ 38 సంవత్సరాల నుండి జిల్లాలోని పలు వ్యవ సాయ మార్కెట్ కమిటీలలో సమర్థవంతంగా విధు లు నిర్వర్తించారని రైతులకు ఆయన చేసిన సేవ లు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఫసిఉల్లా, పొనకల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ అల్లం రవి, కాంగ్రెస్ పార్టీ మం దల అధ్యక్షుడు నందునాయక్, తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ బిసి సంక్షేమ వసతి గృహంలో ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులు

# వసతి సౌకర్యం కోసం దరఖాస్తులు చేసుకోవాలి



విజన్ ఆంధ్ర : హత్నూర దౌల్తాబాద్ హాస్టల్ వార్డెన్ బద్రి ప్రసాద్ మాట్లాడుతూ దౌల్తాబాద్ బిసి హాస్టల్లు ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థుల వసతి కోసం మార్చబడిందని ఆయన తెలిపారు. ఈ వసతి గృహంలో ఉండేందుకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరంతో పాటు డిగ్రీ, బీకాం , ఐటిఐ చదువుకునే విద్యార్థులు సైతం ఈ వసతి గృహంలో ఉండేందుకు ఉన్నతాధికారులు అవకాశం కల్పించినట్లు తెలిపారు. గతంలో ఐదో తరగతి నుండి పదో తరగతి వరకు హాస్టల్లో ఉండే విద్యార్థులకు ఉండే ఈ హాస్టల్లో ప్రస్తుతం ఇంటర్మీడియట్ పై చదువుకునే విద్యార్థుల వసతి కోసం ప్రభుత్వం మార్చబడిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆసక్తిగల విద్యార్థులు ఈ హాస్టల్లో ఉండేందుకు స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. పూర్తి సమాచారం కోసం ఫోన్ నెంబర్ 7989667072 కు సంప్రదించాలని ఆయన కోరారు. దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన సర్టిఫికెట్లు. ఆధార్ కార్డు జిరాక్స్, పదో తరగతి మేము, కులం ,ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు, మూడు పాస్ ఫోటో లు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్, ప్రస్తుతం చదువుతున్న కళాశాల బోనఫైడ్ జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. https://bchostels.cgg.gov.in/Index.do ఆన్లైన్లో సైతం దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

## భూపాలపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎంఆర్ఐ యంత్రం ప్రారంభం

ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ "10 ఏళ్ల అధికారంలో ఉన్న పాలకులకు వంద పడకల జిల్లా ఆసుపత్రికి ఒక సిటీ స్కానింగ్, ఒక సిటీ ఎంఆర్ఐ మిషన్ తేవాలన్న ఆలోచన కూడా రాలేదు. ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి వ్యక్తిగత లాభాల కోసమే పాకులాడారు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి గారి చొరవతో, సీఎస్ గారి సహకారంతో జిల్లాకు ఎంఆర్ఐ సదుపాయం వచ్చింది. ఇది ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఘాటుగా విమర్శించారు.ఇప్పటివరకు ఎంఆర్ఐ స్కానింగ్ కోసం వరంగల్, కరీంనగర్ వంటి నగరాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన దుస్థితి జిల్లా ప్రజలకు తప్పింది. ఇకపై పేద, మధ్యతరగతి రోగులకు స్థానికంగానే ఉచితంగా అత్యాధునిక ఎంఆర్ఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. సీఎం గారి చేతుల మీదుగా, రాష్ట్ర సీఎస్ గారి సమక్షంలో ప్రారంభం కావడంతో జిల్లా ప్రభుత్వాసుపత్రికి మహర్దశ పట్టింది. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్హెచ్ఓ, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం

**-ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**-బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి సమగ్రంగా నమోదు చేపట్టాలి**

**-18 ఏళ్ల నిండిన యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**-ఎన్యుమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి అందజేయాలని విజ్ఞప్తి**

**-ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని వ్యాఖ్య**



కుత్బుల్లాపూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 295వ డివిజన్ బౌరంపేట్ పరిధి ఇందిరమ్మ కాలనీలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం బూత్ లెవెల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్ఓలతో మాట్లాడుతూ, ఓటరు నమోదు ప్రక్రియను ఇంటింటికీ వెళ్లి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండే విధంగా అవసరమైన వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు బీఎల్ఓలు అందజేస్తున్న ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి వివరాలతో సక్రమంగా నింపి తిరిగి సమర్పించాలని హన్మంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన, ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు అయ్యేలా బాధ్యతతో వ్యవహరించాలని, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు విఠల్ పటేల్‌కు విజయపాల్ రెడ్డి అభినందనలు..



పెద్ద శంకరంపేట్: జూన్ 30: విజన్ ఆంధ్ర: నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు యం. విజయపాల్ రెడ్డిని ఆయన స్వగ్రామమైన కల్హేర్ మండలం ఖానాపూర్ (కె)లో భాజపా ఓబీసీ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన కోణం విఠల్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు శ్రావణ్, భాజపా యువ మోర్చా మండల అధ్యక్షుడు కృష్ణ, ధ్రువ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోణం విఠల్ పటేల్‌కు విజయపాల్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింత పటిష్ఠం చేసే దిశగా కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు..

## రైతుల ఖాతాల్లోకి వర్షాకాలం రైతు భరోసా నిధులను విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,

**మంతటి రైతు వేదికలో రైతులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

నాగర్ కర్నూల్ జిల్లా విజన్ ఆంధ్ర జూన్ 30 మంగళవారం : నాగర్‌కర్నూల్ జిల్లాలో 3.43 లక్షల మంది రైతులకు రూ.423 కోట్ల రైతు భరోసా తొమ్మిది రోజుల పాటు దశలవారీగా ఖాతాల్లో జమ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంతో పాటు రైతులకు సాగు పెట్టుబడి భారం తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద వర్షాకాలం సాగుకు సంబంధించిన నిధుల విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక నుంచి బటన్ నొక్కి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు.

ఈ కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా మంతటి రైతు వేదికలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. కార్యక్రమం అనంతరం రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..., రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు రెండు ఎకరాల వరకు భూమి కలిగిన 41.37 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతున్నాయని తెలిపారు.

మొత్తం 73.32 లక్షల మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని, మిగిలిన రైతులకు కూడా దశలవారీగా నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో రైతు భరోసా పథకం కింద మొత్తం 3 లక్షల 43 వేల 604 మంది రైతులకు సుమారు రూ.423 కోట్ల నిధులు విడుదల కానున్నాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. నేటి నుంచి ప్రారంభమై రానున్న తొమ్మిది రోజుల పాటు రైతుల అర్హత, భూ విస్తీర్ణం ఆధారంగా దశలవారీగా నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. వర్షాకాలం సాగు పనులు ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో రైతు భరోసా నిధులు సకాలంలో అందడం వల్ల విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొనుగోలుకు ఆర్థికంగా భరోసా నిధులు రైతులకు మేలు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మంతటి రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ ,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు.

# కరెంట్ పోతే.. చౌరస్తాలో ట్రాఫిక్ 'రెడ్ సిగ్నల్'

**- షాద్‌నగర్‌లో సిగ్నల్స్ నిలిచిపోతే వాహనదారులకు చుక్కలు..**

**- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలంటున్న ప్రజలు.**

**- షాద్నగర్ చౌరస్తా విస్తీర్ణం చేపట్టి... ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి. ఆర్ఎన్ రాము**



షాద్ నగర్, విజన్ ఆంధ్రా జూన్ 30: వేగంగా విస్తరిస్తున్న షాద్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తోంది. హైదరాబాద్--బెంగళూరు జాతీయ రహదారిపై ఉన్న ప్రధాన చౌరస్తాలో వేలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుండటంతో ట్రాఫిక్ సిగ్నల్స్ కీలకంగా మారాయి. అయితే విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రతిసారి సిగ్నల్స్ కూడా పనిచేయకపోవడం వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. కరెంట్ పోయిన వెంటనే సిగ్నల్స్ నిలిచిపోవడంతో నాలుగు వైపుల నుంచి వచ్చే వాహనాలు ఒకేసారి కూడలిలోకి దూసుకురావడం వల్ల ట్రాఫిక్ స్తంభించిపోతోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. వాహనాలు బారులు తీరడంతో ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకోవడానికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ నిలిచిపోయిన సమయంలో ట్రాఫిక్ పోలీసులు చేతితో వాహనాలను నియంత్రించాల్సి వస్తున్నప్పటికీ, పెరుగుతున్న వాహనాల సంఖ్య కారణంగా ట్రాఫిక్‌ను పూర్తిగా అదుపులోకి తేవడం కష్టసాధ్యంగా మారుతోంది. అత్యవసర సేవల వాహనాలు కూడా ట్రాఫిక్‌లో చిక్కుకుపోయే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆర్ ఎన్ రాము ఆవేదన వ్యక్తం చేశారు .విద్యుత్ అంతరాయం వచ్చినా సిగ్నల్స్ పనిచేసేలా యూపీఎస్ లేదా బ్యాటరీ బ్యాకప్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, అవసరమైతే జనరేటర్ సదుపాయం కల్పించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. పట్టణానికి ప్రధాన ద్వారంగా ఉన్న షాద్‌నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత శాఖలను విజ్ఞప్తి చేస్తున్నారు. గత సంవత్సరం నుండి షాద్నగర్ చౌరస్తా విస్తీర్ణం చేయాలంటూ ఎన్నోసార్లు నిరసనలు , అధికారులకు వినతి పత్రాలు అందించిన .... సమస్య పరిష్కారం కావడంలేదని, మరింత జాప్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , రోడ్డు విస్తరణ చేపట్టి వాహనాదారుల భద్రతకు భరోసా కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్ ఎన్ రాము అన్నారు.

# బౌరంపేట్ బతుకమ్మ గ్రౌండ్ పునరుద్ధరణకు చర్యలు

**-ఆక్రమణలు తొలగించి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తెస్తామని కొలన్ హన్మంత్ రెడ్డి హామీ**

**-మహిళల కోసం షెడ్ ఏర్పాటు చేసేందుకు అధికారులతో చర్చిస్తామని వెల్లడి**

**-కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడతామన్న కాంగ్రెస్ ఇంచార్జి**

**-స్థానికుల వినతిపై ప్రాంతాన్ని పరిశీలించిన హన్మంత్ రెడ్డి**



బౌరంపేట్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట్ పరిధి ఇందిరమ్మ కాలనీలో మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునేందుకు కేటాయించిన గ్రౌండ్‌ను పునరుద్ధరించి, అక్కడ శాశ్వత షెడ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కోరారు. గ్రౌండ్‌లో కొందరు అనధికారికంగా షెడ్లు నిర్మించి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తుండటంతో మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కొలన్ హన్మంత్ రెడ్డి మంగళవారం సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ వంటి సాంప్రదాయ పండుగల నిర్వహణ కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రౌండ్‌పై ఉన్న ఆక్రమణలను తొలగించి తిరిగి ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధిత అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే మహిళలు, స్థానిక ప్రజలకు ఉపయోగపడే విధంగా అక్కడ షెడ్ ఏర్పాటు చేయించే అంశాన్ని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న ఇతర సమస్యలపైనా ఆయన స్పందించారు. వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, అంతర్గత రహదారుల అభివృద్ధి తదితర మౌలిక వసతుల కల్పనకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇతరులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఉల్లంఘన.. రూ.20 వేల జరిమానా

**- నాటు సారాయి విక్రయాలపై ఉక్కుపాదం..**

**-చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**



ముత్తారం,జూన్ 30(విజన్ ఆంధ్ర) ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల శ్రీలత బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ రూ.20 వేల జరిమానా విధించింది. గతంలో చట్టవిరుద్ధంగా నాటు సారాయి విక్రయించిన కేసులో ఆమెను రూ.1 లక్ష పూచీకత్తుతో ఏడాది పాటు బైండోవర్ చేసిన అధికారులు,ఈ నెల 20న మరోసారి నాటు సారాయి విక్రయిస్తూ పట్టుబడటంతో కొత్త కేసు నమోదు చేశారు. దీంతో బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు మంగళవారం రూ.20 వేల జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. ముత్తారం మండలంలో నాటు సారాయి తయారీ, విక్రయం,రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాకేష్ కుమార్ హెచ్చరించారు. నాటు సారాయికి సంబంధించిన సమాచారం ఉంటే 8712658820 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రాకేష్ కుమార్,ఎస్ఐ సాయికుమార్‌తో పాటు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ

**ఓటర్ జాబితా ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి.**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ రాములు**

పరిగి, జూన్ 30(విజన్ ఆంధ్ర): ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మంగళవారం పరిగి మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రాములు బూత్ లెవల్ అధికారులతో కలిసి ఎన్యుమరేషన్ పత్రాలను (ఓటరు జాబితా ఫారాలు) ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు గ్రామస్తులు బీఎల్ఓలకు సహకరించాలని కోరారు. బీఎల్ఓ లు ప్రతి ఓటరు ఇంటిని సందర్శించి వివరాలను సేకరించి అవసరమైన వివరాలను నమోదు చేస్తారని చెప్పారు. అర్హులైన ప్రతి ఒకరు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతానికి తోడ్పడాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రాములును కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎం. సత్యనారాయణ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు బి. రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వై జంగయ్య, జి రాములు, బి బాలయ్య, బి చిన్న చంద్రయ్య, వై జంగయ్య, పార్టీ కార్యకర్తలు ప్రేమ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన ఆశ్రమ పాఠశాలలో

## ఏటీడీవో ఆకస్మిక తనిఖీ



ఏన్కూరు, జూన్ 30(విజన్ ఆంధ్ర): మూల పోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం వైరా గిరిజన సంక్షేమ సహాయ అధికారి పీ.రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలిం చి, మెనూ అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల శుభ్రత, స్టోర్ రూమ్ లో నిత్యవసర సరుకుల నిల్వ, స్టాక్ రిజిస్టర్, పాఠశాల రికార్డులను పూర్తిగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి పీరియడ్ ప్లాన్, లెసన్ ప్లాన్, అకడమిక్ క్యాలెండర్ ను అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పాఠశాలలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు, డిప్యూటీ వార్డెన్ డిఎస్.నాగేశ్వరరావు, మరియు ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కంటైనర్ లో గంజాయి తరలింపు ఈగ టీంకు చిక్కిన స్మగ్లర్లు?

బూర్గంపాడు మండల ప్రతినిధి జూన్ 30 (విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక లో ఒడిశా నుంచి ఉత్తరప్రదేశ్ కంటైనర్ లో అక్రమంగా సుమారు 525 కేజీల గంజాయిని మంగళవారం సారపాక వద్ద ఈగల్ టీం స్థానిక పోలీసులు సమరంతో ఈ మెరుపు దాడి చేసి పట్టుకున్నట్టు సమాచారం ఈ నెలలోనే ఈగల్ టీం సుమారు 1200 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడం విశేషం మాదేక దవ్యాలు అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



# మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**-మహాదేవపురం డివిజన్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమం**

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్**

**-ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు పిలుపు**

**-పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు**

కుత్బుల్లాపూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం డివిజన్ (దేవేందర్ నగర్)లో అక్షర జ్యోతి మహిళా సమైక్య ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్––మల్కాజ్గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళా సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి ప్రోత్సాహక కార్యక్రమాలు తదితర సంక్షేమ



పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర జ్యోతి మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎన్. పూలమ్మతో పాటు జ్యోతి, రామలక్ష్మి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యం. సాగర్, దంపనబోయిన శ్రీనివాస్, శివప్ప, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డాన్ శీను, ఋషి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్, సాగర్, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో జులై4న స్పాట్ కౌన్సిలింగ్

**జులై మూడో తేదీలోపు అప్లై చేసుకోవాలని విద్యార్థులకు సూచించిన ప్రిన్సిపాల్ శ్రీదేవి**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు రెండు ఫేస్ల కౌన్సిలింగ్ ముగిసిన తర్వాత మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ ప్రక్రియలో పూర్తి చేయనున్నామని ప్రిన్సిపాల్ పంచదార శ్రీదేవి తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ సివిల్, త్రిబుల్ ఈ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులలో సీట్లు ఉన్నాయన్నారు. మొదటి రెండు కౌన్సెలింగ్ ఫేజుల్లో ర్యాంకు సాధించి సీట్లు పొందని విద్యార్థులు మరియు పాలీసెట్ పరీక్ష రాసి ఉత్తీర్ణులు కాని వాళ్ళు పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ పొందడానికి అర్హత కలదన్నారు. రోస్టర్ పద్ధతి ,మెరిట్ ఆధారంగా సీట్ల భర్తీ జరగనున్నట్లు ప్రిన్సిపాల్ పంచదార శ్రీదేవి తెలిపారు. స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ జులై 7వ తేది శనివారం రోజున ఉంటుందన్నారు. విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో, మరియు ఆరు వేల రూపాయలు తమ అకౌంట్లో ఆన్లైన్ పద్ధతిలో చెల్లించుటకు సిద్ధంగా ఉండాలని, ఫీజు చెల్లించిన అనంతరం సీట్ కేటాయింపు ప్రక్రియ ముగుస్తుందన్నారు. జులై 1వ తేది నుండి కాలేజీ నందు స్పాట్ అప్లికేషన్ ఫారలు లభిస్తాయని. జులై మూడో తేదీలకు కాలేజీలో సమర్పించాలన్నారు. జులై 4వ తేదీన కౌన్సిలింగ్ ప్రారంభమవుతుందని, తల్లిదండ్రులు కాలేజీలో చేరుకొని అన్ని ధ్రువపత్రాలు మరియు ఆరువేల రూపాయల ఆన్లైన్ ఫ్రీ పేమెంట్ చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు. వివరాలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ హుస్నాబాద్ నందు ఈ ఫోన్ నెంబర్ 7997278636 సంప్రదించవచ్చని తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- కూన శ్రీశైలం గౌడ్**

**-నివాసంలో ప్రజల నుంచి వినతిపత్రాల స్వీకరణ**

**-సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ**

**-శుభకార్యాల ఆహ్వాన పత్రికలు అందజేసిన నాయకులు, ప్రజలు**

**-వినతులు, ఆహ్వానాలతో సందడిగా మాజీ ఎమ్మెల్యే నివాసం**



కుత్బుల్లాపూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, నాయకులు మంగళవారం ఆయన నివాసంలో కలిసి పలు ప్రజా, సామాజిక సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్, సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం తన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు తమ కుటుంబాల్లో జరగనున్న శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యేకు అందజేసి, కార్యక్రమాలకు హాజరై ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో శ్రీనివాస్‌కు ఘన వీడ్కోలు

- వారం రోజులకే ప్రభుత్వ సేవకు వీడ్కోలు
- సన్మానించి సేవలను కొనియాడిన అధికారులు, ప్రజాప్రతినిధులు
- అందరి సహకారం మరువలేనిదన్న శ్రీనివాస్

పెద్ద శంకరంపేట్: జూన్ 30: విజన్ ఆంధ్ర: వారం రోజుల క్రితం పెద్ద శంకరంపేట మండల అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి ఆయనకు వీడ్కోలు పలికారు.

ఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించారని పలువురు కొనియాడారు. ప్రభుత్వ సేవలో ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలో పనిచేసే అవకాశం లభించడం తన అదృష్టమని, ఉద్యోగ జీవితంలో సహకరించిన అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారం జీవితాంతం గుర్తుండిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కోసం సీపీఐ సంతకాల ఉద్యమం

### బలాహన్‌పూర్‌లో ప్రభుత్వ బడి ఏర్పాటు చేయాలని డిమాండ్

బెల్లంపల్లి జూన్ 30 విజన్ ఆంధ్ర : తాండూర్ మండలంలోని బలాహన్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లేక చిన్నారులు ఆరు కిలోమీటర్ల దూరంలోని ఇతర గ్రామాలకు వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దీంతో పలువురు పేద, గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై బాలకార్మికులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం--2009 ప్రకారం ప్రతి విద్యార్థికి సమీపంలోనే పాఠశాల ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కును అమలు చేయాలని డిమాండ్ చేశారు. బలాహన్‌పూర్‌లో వెంటనే ప్రభుత్వ పాఠశాల మంజూరు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, మండల కౌన్సిల్ సభ్యుడు కొండు సాయికుమార్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యపై డిఎస్పికి బిజెపి నేతల వినతి



తాండూరు, జూన్ 30 (విజన్ ఆంధ్ర): తాండూర్ పటణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి బిజెపి నేతలు తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. తాండూరు పట్టణ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ సిబ్బంది పెంచుట, రాష్ డ్రైవింగ్ పై, రోడ్లపై అక్రమంగా అన్యాక్రాంతం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇటు ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కాకూడదని వీటన్నిటిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి వినతిపత్రాన్ని అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ బిజెపి 23వ వార్డు కౌన్సిలర్ అంతారం కిరణ్ కుమార్, 33వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, చిదిరి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గౌడ్, చందు చాకలి బిచ్చప్ప బబ్లు బస్వరాజ్ తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు

-131వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల పరిశీలన

-అర్హులైన ప్రతి ఓటరు పేరు నమోదు కావాలని అధికారులకు సూచనలు

-సహాయ కమిషనర్, జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించిన నాయకులు

-ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకమని అవగాహన



కుత్బుల్లాపూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 131వ డివిజన్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమాన్ని మంగళవారం సంబంధిత సహాయ కమిషనర్, జీహెచ్ఎంసీ పర్యవేక్షకుడు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో కలిసి సీనియర్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర న్యాయ విభాగం కన్వీనర్, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జాకీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల ధృవీకరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడంతో పాటు, వివరాల్లో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలక పాత్ర పోషిస్తుందని, అందరూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-బాచుపల్లి ఎమ్మార్వోకు సీఐటీయూ వినతిపత్రం

-సంక్షేమ పథకాలను ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించవద్దని డిమాండ్

-జీఓ నెం.12ను వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి

-సీఎస్‌సీ హెల్త్ టెస్టుల పేరుతో సంక్షేమ నిధుల దుర్వినియోగమని ఆరోపణ

-సహజ మరణ పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్

-60 ఏళ్లు నిండిన కార్మికులకు నెలకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని విజ్ఞప్తి

-సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరిక

బాచుపల్లి, జూన్ 30 (విజన్ ఆంధ్ర): భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో బాచుపల్లి మండల ఎమ్మార్వో వాణి రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ బాచుపల్లి మండల కన్వీనర్ రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన జీఓ నెం. 12ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ద్వారానే కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు అందించాలని, సీఎస్‌సీ హెల్త్ టెస్టుల పేరుతో కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా సంక్షేమ నిధులు వృథా చేస్తున్నారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించి నిధులు విడుదల చేయాలని కోరారు. సహజ మరణ పరిహారాన్ని రూ. 5 లక్షలకు పెంచాలని, 60 సంవత్సరాలు పూర్తిచేసుకున్న భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ. 6 వేల పింఛన్ అందించాలని, అర్హులైన కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జూలై 22, 2025న ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం. 12 ద్వారా ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్య పథకాలను ప్రైవేట్ బీమా సంస్థల ద్వారా అమలు చేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు. అనంతరం ట్రెయిల్ బ్లేజర్ బ్రోకర్స్ సంస్థ ద్వారా వందల కోట్ల రూపాయలను ప్రైవేట్ బీమా కంపెనీలకు బదిలీ చేశారని ఆరోపించారు. కేంద్ర చట్టాలు, రాష్ట్ర సంక్షేమ బోర్డు నిబంధనలను ఉల్లంఘిస్తూ ఈ చర్యలు చేపట్టడం కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకుడు వెంకట్రాజ్యం, మండల నాయకులు పి. భాస్కర్, పి. స్వామి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా కార్యాలయంలోనే మూలుగుతున్న ఇందిరమ్మ చీరలు

### నెలలుగా పంపిణీకి నోచుకోని చీరలు..



బెల్లంపల్లి జూన్ 30 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డుల స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసేందుకు పంపిన ఇందిరమ్మ చీరలు నెలలుగా మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా కార్యాలయంలోనే నిల్వ ఉండిపోవడం చర్చనీయాంశంగా మారింది.

నెలలు గడిచినా ఇప్పటివరకు అర్హులైన మహిళలకు చీరలు అందలేదు. మెప్మా కార్యాలయంలో వందలాది చీరల బస్తాలు పేరుకుపోయి ఉన్నవి స్వయం సహాయక సంఘాల మహిళలకు అందాల్సిన చీరలు . నెలల తరబడి నిల్వ ఉంచడంతో చీరలు ఎలుకలు, పురుగుల బారిన పడి దెబ్బతింటాయేమోనన్న ఆందోళన మహిళల్లో వ్యక్తమవుతోంది. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పంపించిన చీరలు సకాలంలో పంపిణీ కాకపోవడంతో పథకం లక్ష్యమే దెబ్బతింటోందని కొందరు వాపోతున్నారు.

మున్సిపల్ పాలకవర్గం, సంబంధిత అధికారులు పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయకపోవడంతో మహిళలు నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వం పంపించిన చీరలు గోదాముల్లోనే ఉండిపోవడం కంటే వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని మహిళలు కోరుతున్నారు.

ఈ విషయమై స్థానిక మెప్మా టీఎం సీ. దుర్గయ్యను వివరణ కోరగా, “ఇందిరమ్మ చీరల పంపిణీ త్వరలోనే ప్రారంభిస్తాం. అర్హులైన స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ చీరలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం” అని తెలిపారు.

అయితే, అధికారులు ఇచ్చిన హామీ ఈసారైనా కార్యరూపం దాల్చాలని, నెలలుగా ఎదురుచూస్తున్న మహిళలకు ఇకపై ఆలస్యం చేయకుండా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య, బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక...

**కలెక్టర్ పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నిక ప్రక్రియ..**

**ఎక్స్ అఫిషియో ఓటును వినియోగించుకున్న ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి..**

బోధన్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): బోధన్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియను మంగళవారం కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. బోధన్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యవేక్షణలో కొనసాగింది. ఎక్స్ అఫిషియో సభ్యుని హోదాలో ప్రభుత్వ సలహాదారు, స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలో పాల్గొన్నారు. సరిపడా కోరంను నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. ఎక్స్ అఫిషియోను కలుపుకుని మొత్తం 39 మందికి గాను, పూర్తి స్థాయిలో 39 మంది సభ్యులు హాజరయ్యారు. ఆయా కేటగిరీల వారీగా కో ఆప్షన్ పదవి కోసం వచ్చిన ప్రతిపాదనల మేరకు పేర్లను చదువుతూ, చేతులు ఎత్తే పద్ధతి ద్వారా నలుగురు సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నిక ప్రక్రియను ప్రిసైడింగ్ ఆఫీసర్ ప్రకటించిన తదుపరి 12 మంది ఎంఐఎం కౌన్సిలర్లు ఎన్నికను బహిస్కరిస్తున్నామని ప్రకటించి సమావేశం హాల్ నుండి బయటకు వెళ్లిపోయారు. మిగతా సభ్యులతో ఎన్నిక ప్రక్రియను కొనసాగించారు. నాలుగు కోఆప్షన్ పదవులకు గాను మొత్తం 35 దరఖాస్తులు రాగా, పేర్లను చదువుతూ, చేతులు ఎత్తే పద్ధతి ద్వారా కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు. ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా నిబంధనలను పక్కాగా పాటిస్తూ, వీడియో చిత్రీకరణ మధ్య పూర్తి పారదర్శకంగా ఈ ఎన్నిక ప్రక్రియ జరిపించారు.

మెజారిటీ సభ్యుల (19 మంది) మద్దతు మేరకు దండు సంగ్రామ్, మాసుల లక్ష్మి, మహమ్మద్ ఇమ్రాన్, రఫీయా బేగంలు కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ జాదవ్ కృష్ణ ప్రకటించారు. నూతనంగా కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన వారికి నియామక ధృవీకరణ పత్రాలు అందజేశారు. కో ఆప్షన్ ఎన్నికను పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులకు ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందలు తెలిపారు. ఈ ఎన్నిక ప్రక్రియలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, బోధన్ ఆర్డీఓ విజయకుమారి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పాలిటెక్నిక్‌లో 26 స్పాట్ అడ్మిషన్ సీట్లు



బెల్లంపల్లి జూన్ 30 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీజీపాలీసెట్ --2026 ఇంటర్నల్ స్లైడింగ్ అనంతరం మొత్తం 26 సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సీట్లను జూలై 4న స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.

జూలై 1 నుంచి 3 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ (ఈఐ)లో 15, మైనింగ్ ఇంజినీరింగ్ (ఎంఎన్)లో 6, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ (ఏఆర్)లో 4, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ (ఈఈ)లో ఒక సీటు ఖాళీగా ఉంది.

అభ్యర్థులు వ్యక్తిగతంగా కళాశాలకు హాజరై టీజీపాలీసెట్ --2026 ర్యాంక్ కార్డు (అర్హులైన వారికి), ఎస్ఎస్సీ మార్కుల మెమో, స్టడీ సర్టిఫికెట్లు, టీసీ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు (అవసరమైతే)తో పాటు వాటి జిరాక్స్ ప్రతులను సమర్పించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

గమనిక:స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని తెలిపారు.

# ఫీజు దోపిడీకి అడ్డుకట్ట వేయాలి: ఏబీవీపీ

**-ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముట్టడించిన విద్యార్థులు**

**-తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుతో ఏబీవీపీ ఆందోళన**

**-రూ.11 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదలకు డిమాండ్**



కుత్బుల్లాపూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయాన్ని విద్యార్థులు ముట్టడించారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ రేగోడ్ నాగేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజు దోపిడీని ప్రభుత్వం కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావాల్సిన సుమారు రూ.11 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. డిగ్రీ ప్రవేశాల సమయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను విస్మరించి విద్యార్థుల నుంచి మొత్తం ఫీజును ముందుగానే చెల్లించాలని ఒత్తిడి చేస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలులో జాప్యం కారణంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన, అందుబాటులో ఉన్నత విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఏబీవీపీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ ఆందోళనలో ఏబీవీపీ రాష్ట్ర, విభాగ, జిల్లా నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపాలిటీ కో--ఆప్షన్? ఎన్నికలను బహిష్కరించిన ఎంఐఎం,బీజేపీ...

బోధన్, జూన్30 (విజన్ ఆంధ్ర) : బోధన్? పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ల ఆధ్వర్యంలో కో--ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం, బిఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరుకావాల్సి ఉండగా ఎంఐఎం,బీజేపీ కౌన్సిలర్లు ఎన్నికలను బహిష్కరించారు. మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశం నిర్వహించకుండా ఒకేసారి కోఆప్షన్ ఎన్నిక, జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించడంపై గుర్రుగా ఉన్న కౌన్సిలర్లు కో ఆప్షన్ ఎలక్షన్?ను బాయ్?కాట్? చేశారు. కార్యాలయం ఆవరణలో నేల పై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎజెండా అంశాలను చర్చించకుండానే కేవలం నిమిషాల వ్యవధిలోనే జనరల్? బాడీ మీటింగ్?ను ముగించడంపై కౌన్సిలర్లు నిరసన తెలిపారు. సమావేశం హాల్? నుంచి బయటకు వచ్చి నినాదాలు చేశారు. పూర్తిగా ఏకపక్షంగా జనరల్ ? బాడీ సమావేశం నిర్వహించారని, ఎలాంటి సమస్యలను చర్చించకుండానే ముగించారని నినదించారు.

# 30 నెలల్లో 27 వేల కోట్లు రైతాంగానికి ఇచ్చినం

**-గత ప్రభుత్వం రైతుబంధు వేయడానికి నెలలు గడిపారు, మేము తొమ్మిది రోజుల్లో రైతు భరోసా పూర్తి చేస్తాం**

**బెంగాల్, బీహార్ మాదిరిగా బిజెపి వ్యతిరేక ఓట్లు తొలగించే ప్రయత్నం**

**-బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 30 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మంగళవారం నుండి రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తుందన్నారు.గత ప్రభుత్వం వర్షాకాలంలో మొదటి సారి రైతు బంధు 4 వేలు ఇచ్చారు తరువాత ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మెసేజ్ ల రూపంలో గలగల మోగించారన్నారు.అప్పుడు రైతు బంధు పూర్తి చేయడానికి కొన్ని నెలలు ఇచ్చారని ఏద్దేవా చేశారు.మా ప్రభుత్వం 2025లో తొమ్మిది రోజుల్లో వేశామని 2026 లో రెండు ఎకరాలకు వేశామన్నారు.ఇప్పుడు కూడా 9 రోజుల్లో పూర్తి చేస్తామని, 30 నెలల్లో 27 వేల కోట్లు రైతాంగానికి ఇచ్చామన్నారు.రైతులకు సన్న వడ్లు బోనస్, పనిముట్లు ఇస్తున్నామన్నారు.ధాన్యం కొనుగోలు సరఫరా ,విత్తనాల సరఫరా లో ,విద్యుత్ లో ఎలాంటి లోటు లేకుండా చూసుకుంటున్నామని,

ఎరువులకు సంబంధించి కేంద్రం బాధ్యత వహించాలని,బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు.ప్రతి రైతు వేదిక దగ్గర యూరియాపై ఏఈఓలు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. హుస్నాబాద్ లో రైతులకు అవసరమైన ఎరువులు ఉన్నాయన్నారు.ఓటరు సవరణ జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ అర్హత కలిగిన ఒక ఓటు కూడా పోకుండా చూస్తుందన్నారు.బీజేపీ వారి క్యాచర్ ఓట్లు తొలగిస్తుందని,.బీహార్ బెంగాల్ లో వారి వ్యతిరేక ఓట్లు తొలగించిందన్నారు. అక్కడ పేట మండలం దుబ్బ తండ గ్రామపంచాయతీ పరిధిలోని రాజుల తండా, పంజాగుట్ట తండాలో రాస్తాంధ్ర వరకు నిర్మిస్తున్న బీటీ రహదారి పనులను మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొన్నారు జాబితాలో నమోదయాల అధికారులు ప్రక్రియను సామర్థ్యం గా పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ సింగిల్ విండో చైర్మన్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ బంక చందు, డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ జంగంపల్లి ఐలయ్య అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు వడ్డేపల్లి వెంకటరమణ వెన్న రాజు కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్ అక్కు శ్రీనివాస్ బూరుగు కృష్ణస్వామి, గుగులోతు రాంబాబు కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు మంత్రుల చేతుల మీదుగా విడుదల చేస్తున్నారని మంత్రి పన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామ రైతు వేదిక నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

# గ్రామ భద్రతకు సీసీ కెమెరాలు సమర్థవంతమైన రక్షణ

## సీఐ భూపాల్ శ్రీధర్



చేవెళ్ల,జూన్ 30 (విజన్ ఆంధ్ర): ప్రజల సహకారంతో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగితే నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావం మరింత పెరుగుతుంది అని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ సమక్షంలో నాన్‌చేరి గ్రామపంచాయతీ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు అందించిన రూ. 3.75 లక్షల చెక్కును మంగళవారం నాన్‌చేరి సర్పంచ్ పులుమామిడి అశోక్‌కు అందజేశారు. నాన్‌చేరి గ్రామంతో పాటు అనుబంధ గ్రామాలైన ఇంద్రారెడ్డి నగర్, కిష్టాపూర్, ఖానాపూర్ గేట్ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం దాతలు కుంచం కుమార్, చేవెళ్ల ఇంద్రపాటి టిల్లు ఈ విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ... గ్రామాల భద్రతలో సాంకేతికతను వినియోగించుకోవడం కాలానుగుణ అవసరమని, ప్రజల భాగస్వామ్యంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. అనంతరం సర్పంచ్ పులుమామిడి అశోక్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం ముందుకొచ్చిన దాతలకు గ్రామపంచాయతీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కెమెరా ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్ నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా బిజేపి ఇన్ ఛార్జిగా వరప్రసాద్



తిరుపతి : బిజేపి తిరుపతి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి టి.డి.వరప్రసాద్ ను నియమిస్తూ బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఇన్ చార్జిలను నియమిస్తూ అన్నమయ్య జిల్లాకు తిరుపతి వాసి, సీనియర్ బిజేపి నాయకులు వరప్రసాద్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా బిజేపి స్థానిక నాయకుల సమన్వయంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# ఆద్యకళా సమితి ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలి గంధం నరేందర్ డిమాండ్



విజన్ ఆంధ్ర(30)హైదరాబాద్ : ఆద్యకళా సమితి సభ్యులు ఇటీవల చేసిన ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయాల కో కన్వీనర్ గంధం నరేందర్ డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాలం చెల్లిన సిద్ధాంతాల పేరుతో రోజుకో కొత్త వివాదానికి తెర లేపుతున్న ఆద్యకళా సమితి సభ్యులు నిజంగా కళా ఖండాల పరి రక్షణపై చిత్తశుద్ధి కలిగి ఉంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయాలని సూచించారు, విశ్వ విద్యాలయాల విద్యార్థులను ఇటువంటి అంశాల్లోకి లాగడం సరికాదని అన్నారు, తెలుగు విశ్వ విద్యాలయ ప్రాంగణంలో వివాదాస్పద కళా ఖండాలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులను కాలం చెల్లిన సిద్ధాంతాల వైపు మళ్లించే ప్రయత్నం జరుగుతోందనే అనుమానం వ్యక్తం చేశారు, ఇలాంటి చర్యలను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు, ఆద్యకళా సమితి సభ్యులు, తిరుమల రావు గత కార్యకలాపాలు తెలంగాణ సమాజానికి తెలుసని, గిరిజనుల పేరుతో గతంలో జరిగిన పరిణామాలను ప్రజలు మరచి పోలేదని ఆయన వ్యాఖ్యానించారు, విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తి, విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఏబీవీపీ రాజీలేని పోరాటానికి సిద్ధంగా ఉందని గంధం నరేందర్ స్పష్టం చేశారు

## జూలై 2న తెలంగాణ మోడల్ స్కూల్‌లో

# స్పాట్ అడ్మిషన్లు

**-6, 7వ తరగతులతో పాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు**

**- ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఏసీఈ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీ**

పెద్ద శంకరంపేట్: జూన్ 30: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలంలోని తిరుమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్‌లో 2026–27 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీ కోసం జూలై 2న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సి. శ్రీలత తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 6, 7వ తరగతులతో పాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఏసీఈ కోర్సుల్లో ప్రవేశాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరై అర్హత సాధించిన విద్యార్థులు మాత్రమే స్పాట్ అడ్మిషన్లకు అర్హులని తెలిపారు. అభ్యర్థులు అవసరమైన అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో నిర్ణీత సమయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సి. శ్రీలత సూచించారు.

# వివాదం అవుతున్న బాల్కొండ తెలంగాణ పబ్లిక్ స్కూల్ - ప్రజల మనోభావాలు

ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ నిజామాబాదు జూన్ 30 :- తెలంగాణ ప్రభుత్వశీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ముఖ్య మంత్రి ప్రకటన చేసారని బాల్కొండ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కాకుండ ఏమాత్రం సౌకర్యాలు లేని కూ గ్రామంలో ఏర్పాటు చేస్తే ప్రభుత్వనీకి చెడ్డ పేరు వస్తుందని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్ మంగళవారం రోజు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు.ఇది ఇలావుండగా నిజామా బాదు జిల్లా బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం “కన్యాకుమారి నుండి కాశ్మీర్ “ వరకు వెళ్లే జాతీయ రహదారి ఆనుకొనే ఉంది. రవాణా రోడ్డు సౌకర్యాలు ఉన్నాయి. తెలంగాణ పబ్లిక్ స్కూల్ బాల్కొండ లో కాకుండ చిన్న మండలం అయిన భీంగల్ లోని గోన్ గోపుల లలో పెట్టాలని జిల్లా అధికారులు ఎలా నిర్ణయం చేస్తానని బాల్కొండ నియోజక వర్గం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అయన వివరించారు. భీంగల్ నుండి గోన్ గోపుల జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల (13) కిలో మీటర్లు భీంగల్ నుండి నిజామాబాదు మార్గలో ఉంది.ఈ పాఠశాల భూమి రికార్డు ప్రకారం 4.30 ఎకరాలని పాఠశాల ప్రధాన ఆచార్యులు ఏ. శ్రీనివాస్ రెడ్డి సోమవారం తెలిపారు. ఈ పాఠశాలలో సైన్స్,కంప్యూటర్ లు అన్ని ఒక గదిలో మూలకు పెట్టి ఉన్నాయి.పైగా ఇదే పాఠశాల గగ్రౌండ్ లో గ్రామ పంచాయతి కార్యాలయం ఉంది. ఇదే విషయంలో స్థానిక సర్పంచ్ చేపూర్ చరణ్ గౌడ్ తో సంప్ర దించగ మరో 2 ఎకరాలు ప్రైవేట్ గ కొనుగోలు చేస్తామని అన్నారు. పైగ ఈ ఊరి జనాభా పురుషులు స్త్రీలు కలిపి 2500 మంది మాత్రామే.ఈ కు గ్రామానికి రోడ్డు రవాణా సౌకర్యాలు నామ మాత్రమే ఇక్కడ గ్రామం వారు నిజామాబాదు భీంగల్ వైపు వెళ్లాలాన్ని ఆటోలు మీదే ప్రయానించ వలసిందే.ఇది ఇలా ఉండగా రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నాయకుడికి గోన్ గోపులలో నివసిస్తున్న ఒకే కులానికి దెగ్గర బంధుత్వం ఉండటంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్,ఇంటిగ్రే టెడ్ స్కూల్ లను తమ సొంత గ్రామశీ పరిధిలోనే ఏర్పాటు చేయాలని నిజామా బాదు జిల్లా అధికారులపై ఒత్తిడి తేవడంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గోన్ గొప్పులలో ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశారని తెలుస్తుంది.

**గోనుగోపుల కంటే బాల్కొండ లో వనరులు అపారశీ**

బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రానికి ఆనుకొని ముప్కాల్, రేంజర్ల, మోర్తాడ్ కమ్మర్పల్లి ఏరుగట్ల మండలాలు ఉన్నాయి పై మండలాలకు రవాణా సౌకర్యాలు ఉన్నాయి.బాల్కొండ జిల్లా పరీషాద్ ఉన్నత పాఠశాల లో తెలుగు, ఇంగ్లీష్ ఉర్దూ మీడియం విద్యార్థిని విద్యార్థుల సంఖ్య (340)ఉపాధ్యాయుల సంఖ్య (22),గదుల సంఖ్య (20)పైనే ఉన్నాయి.ఈ ఉన్నత పాఠశాల తో పాటు క్రీడా ప్రాంగణం కలిసి నాలుగు ఎకరాల భూమి ఉంది ఈ పాఠశాలలో సైన్స్, కంప్యూటర్, మాథ్స్ ల్యాబులతో పాటు మినీ స్టేడియం గ్రౌండ్ తో పాటు ప్రభుత్వ భూములతో అన్ని హంగులతో ఉందని వీటిని మంగళవారం రోజున నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, నవీన్, నర్సింగ్ రావు, అశోక్, తో పాటు జె. యే. సి. నాయకులు పరిశీలన చేసారు. ఇది ఇలా ఉండగా జిల్లా పరిషత్ పాఠశాల వెనుక పడమటి భాగంలో రెవెన్యూ రికార్డు ప్రకారము 4.00 ఎకరాల ప్రభుత్వ భూమి శ్రీ నిమిషంబ దేవి ఆలయం వరకు ఉంది. ఈ భూమితో కలిపి దాదాపు 8:30 ఎకరాలు ఇదే భూమిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తే బ్రహ్మాండమైన క్రీడా మైదానాలు నిర్మించవచ్చు పైగా ఇప్పుడు ఉన్న క్రీడ మైదానం (మినీ స్టేడియం) పూర్తి చదనుగ (లెవెల్ ) ఉందని బాల్కొండ తెలంగాణ పబ్లిక్ స్కూల్ జే.ఏ.సీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేసారు. బాల్కొండ లోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెడితే బాల్కొండ నియోజకవర్గ విద్యార్థులకు మేలు జరుగు తుందని బాల్కొండను కాకుండ గోన్ గొప్పుల లో పెట్టడం వలన ప్రాంత విద్యార్థులు అక్కడికి వెళ్లే పరిస్థితి ఉండదని విద్యార్థుల తల్లి తండ్రులు వాపోతున్నారు.

ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది.

బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గ కేందాన్ని కాదని మారు మూల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ పెడితే ప్రభుత్వనీకి చెడ్డ పేరు వస్తుందని ప్రజలు వాపోతున్నారు.ఇది ఇలా ఉండగా బాల్కొండ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మోడల్ స్కూల్ ప్రక్కన గల ముక్కిడి ఫఖీర్, బోదపల్లి గుట్టలతో కలిపి వందల ఏకరాల ప్రభుత్వ భూమి ఉంది. గుట్టల్ని జే. సి. బి. లతో చదును చేసి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేస్తే బాల్కొండ అసెంబ్లీ నియోజక వర్గానికి గుర్తింపు ఇచ్చినట్లు ఉంటుందని ఈ ప్రాంత ప్రజానీకం విజ్ఞప్తి చేస్తున్నారు. ఏం. ఎల్. ఏ తో పాటు కాంగ్రెస్ వైఖరి ఏమోటో తెలపాలి.





బాల్కొండ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ తో పాటు ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకై స్థానిక ఏం. ఎల్. ఏ తో పాటు కాంగ్రెస్ వైఖరి ఏమోటో తెలపాలని ప్రజలు పౌరులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రత్యేక జి. ఓ తెచ్చుకోండి అన్యంతరం లేదంటున్నా ప్రజానీకం

కాంగ్రెస్ ప్రభుత్వంలోని నాయకుల సొంత గ్రామాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇంటిగ్రే టెడ్ స్కూల్ లను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వపరంగా ప్రత్యేక జీ.వో.లను తీసుకోవస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని వివిధ గ్రామాల ప్రజలు, పౌరులు విద్యార్థులు తల్లి దండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

మిమ్ముల్ని - యాది మరువం బాల్కొండ నియోజక వర్గానికి ప్రభుత్వం నుండి న్యాయ బద్దంగా రావలసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ బాల్కొండలో కాకుండా మీ భీంగల్ ప్రాంతానికి తరలించి తీసుక పోవడం,పైగా గతంలో బీంగల్ జనాభా కంటే బాల్కొండ ఎక్కువే. కానీ బీంగల్ ను మున్సిపాలిటీ చేయడం పట్ల మా బాల్కొండ నియోజకవర్గం ప్రజలు యాది మరువమని నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామజిక సంస్కృతిక విభాగం అధ్యక్షులు సీనియర్ సిటిజెన్ బి. నర్సింగ్ రావు ఈ సందర్భంగా వివరిస్తు బాల్కొండకు జరుగుతున్న అన్యాయం గురించి సామజిక మార్గం ద్వారా విశ్రుత ప్రచారం చేసి రాబోయే ప్రతి ఎన్నికల్లో మీ పార్టీని మిమ్మల్ని మా ఓటు అనే ఆయుధంతో మీకు వ్యతిరేకంగా ఓట్లు వేసి మిమ్మల్ని,మీతో పాటు మీ పార్టీ అభ్యర్థుల్ని చిత్తు.... చిత్తుగా ఓడిస్తాం ఇది మాత్రం నిజం అని నర్సింగ్ రావు వివరించారు.

# పేదలకు వరంగా ఉచిత వైద్య శిబిరం

-మగ్దూమ్‌నగర్‌లో ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ
-శిబిరాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్
-స్వచ్ఛంద సంస్థ, వైద్యుల సేవలను అభినందించిన మాజీ కార్పొరేటర్
-వందలాది మంది ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్య బృందం



జగద్గిరిగుట్ట, జూన్ 30 (విజన్ ఆంధ్ర) :జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూమ్‌నగర్‌లో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ నివాస కార్యాలయం వద్ద జీఎల్ఆర్ఏ ఇండియా ఆధ్వర్యంలో, మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి వైద్యుల బృందం సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుపేదలు అధికంగా నివసించే బస్తీల్లో తరచూ ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం వల్ల అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించేందుకు వీలు కలుగుతుందని అన్నారు. శిబిరం నిర్వహించిన జీఎల్ఆర్ఏ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు, సహకరించిన మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి వైద్యుల బృందానికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వైద్యుల బృందం మాట్లాడుతూ రక్తపోటు, మధుమేహం పరీక్షలతో పాటు వైరల్ జ్వరాలు, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, కీళ్ల నొప్పులు తదితర సాధారణ ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు డా. సంజయ్ కుమార్, డా. సౌజన్య, స్నేహ, శివాని పాల్గొన్నారు. అలాగే మాజీ అధ్యక్షుడు రుద్రా అశోక్, మల్లేష్ గౌడ్, కొలుకుల జైహింద్, వేణు యాదవ్, పాపిరెడ్డి, సీహెచ్ దాసు, ప్రభాకర్, హనుమంతు, విట్టల్ గౌడ్, రాయి రాజేష్, సునీల్ రెడ్డి, సంపత్ రెడ్డి, జై మల్లేష్, సబిత, ఉమారాణి, సతీష్ తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు

### - విగ్రహ ప్రతిష్టకులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మంగపేట విజన్ ఆంధ్ర జూన్ 30 : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి పిలుపు మేరకు మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకు తిమ్మంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు 9 వేలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో పూజారి సురేంద్రబాబు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు చేరుపెల్లి మాజీ సర్పంచ్ జనగాం రామచంద్రబాబు మాజీ జెడ్పిటిసి ఆక రాధాకృష్ణ. తిమ్మంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు చిన్న పెళ్లి రాంబాబు. మల్లూరు ట్రస్ట్ డైరెక్టర్ బోడ బొర్రయ్య. ఐ ఎన్ టి సి మండల అధ్యక్షులు పుల్లూరి తిరుపతి శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ దాత బంబోతుల విజయ్ మురళి గుండు ప్రసాద్ బాసారి కాని హరికృష్ణ బాసారి కాని నాగార్జున లొంక రాజు పాల్గొన్నారు.

## తప్పిపోయిన మహిళను కుటుంబానికి చేర్చిన పేట్ బషీరాబాద్ పోలీసులు

కుత్బుల్లాపూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుంచి తప్పిపోయిన ఓ మహిళను గుర్తించి, ఆమెకు చికిత్స అందించి చివరకు కుటుంబ సభ్యులను గుర్తించి అప్పగించడం ద్వారా పేట్ బషీరాబాద్ పోలీసులు తమ మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 21వ తేదీన మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో అపర్ణ పామూరు ప్రాంతంలో ఓ మహిళ మతిస్థిమితం లేకుండా తిరుగుతుండటాన్ని స్థానికులు గమనించి డయల్-100కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పేట్ బషీరాబాద్ పోలీసులు ఆమెను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ, ఆమె ఎలాంటి సమాచారం చెప్పలేకపోయింది. అనంతరం పోలీసులు కేవీ రెడ్డి నగర్, గుండ్లపోచంపల్లి పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టినా ఆమెకు సంబంధించిన ఆచూకీ లభించలేదు. దీంతో అదే రోజు సాయంత్రం షామీర్‌పేట్‌లోని మాతృశ్రీ అనాథ ఆశ్రమంలో ఆమెను చేర్పించి వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. చికిత్స అనంతరం మహిళ తన పేరు పింకీ బై గోసాయి (30) అని, తన భర్త పేరు బబ్బులు (35) అని తెలిపింది. తాము వికారాబాద్ జిల్లా తాండూరు గాంధీనగర్‌కు చెందినవారమని వెల్లడించింది. ఈ నెల 16వ తేదీన ఇంటి నుంచి తప్పిపోయి వచ్చినట్లు తెలిపింది. వెంటనే పోలీసులు ఆమె భర్తను సంప్రదించి ఆశ్రమానికి పిలిపించారు. అవసరమైన ధృవీకరణ ప్రక్రియ అనంతరం మహిళను భర్తకు సురక్షితంగా అప్పగించారు. తన భార్యను క్షేమంగా అప్పగించిన పేట్ బషీరాబాద్ పోలీసులకు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా పేట్ బషీరాబాద్ పోలీసుల తక్షణ స్పందన, మానవతా దృక్పథం, సేవా భావాన్ని స్థానికులు అభినందించారు.

# సహకార స్ఫూర్తితో రైతు అభివృద్ధికి సమష్టి కృషి

-ఆల్వాల్‌లో సహకార వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం
-సహకార చట్టాలు, రైతులకు లభించే ప్రయోజనాలపై అవగాహన
-ఎఫ్‌పీఓ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని పిలుపు
- పాల్గొన్న జిల్లా సహకార శాఖ అధికారులు, సంఘం ప్రతినిధులు




కుత్బుల్లాపూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): జూన్ 29 నుంచి జూలై 6 వరకు నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల సందర్భంగా ఆల్వాల్‌లోని సిండికేట్ ఫార్మర్స్ సర్వీస్ కోఆపరేటివ్ సంఘం ఆధ్వర్యంలో రైతులకు సహకార వ్యవస్థపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్. సురేఖ రాణి మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. సహకార నియమాలు, చట్టాలపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలను సమర్థవంతంగా పొందవచ్చని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ) సభ్యత్వ నమోదును వేగవంతం చేసి మరింత మంది రైతులను సంఘటితం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి జి. శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ తోట గోపాల్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆర్.ఎం.వి. ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు. వారు సహకార సంఘాల ద్వారా రైతులకు అందుతున్న సేవలు, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలు, సహకార వ్యవస్థ బలోపేతం అవసరంపై రైతులకు వివరించారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై సహకార రంగానికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# సహకార స్ఫూర్తితో రైతు అభివృద్ధికి సమష్టి కృషి

-ఆల్వాల్‌లో సహకార వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం
-సహకార చట్టాలు, రైతులకు లభించే ప్రయోజనాలపై అవగాహన
-ఎఫ్‌పీఓ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని పిలుపు
- పాల్గొన్న జిల్లా సహకార శాఖ అధికారులు, సంఘం ప్రతినిధులు



కుత్బుల్లాపూర్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): జూన్ 29 నుంచి జూలై 6 వరకు నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల సందర్భంగా ఆల్వాల్‌లోని సిండికేట్ ఫార్మర్స్ సర్వీస్ కోఆపరేటివ్ సంఘం ఆధ్వర్యంలో రైతులకు సహకార వ్యవస్థపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్. సురేఖ రాణి మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతానికి సభ్యుల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. సహకార నియమాలు, చట్టాలపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలను సమర్థవంతంగా పొందవచ్చని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పీఓ) సభ్యత్వ నమోదును వేగవంతం చేసి మరింత మంది రైతులను సంఘటితం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి జి. శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ తోట గోపాల్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆర్.ఎం.వి. ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు. వారు సహకార సంఘాల ద్వారా రైతులకు అందుతున్న సేవలు, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలు, సహకార వ్యవస్థ బలోపేతం అవసరంపై రైతులకు వివరించారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై సహకార రంగానికి సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## తెలంగాణ రాష్ట్రంలో
# భీమ్ పేమెంట్స్ యాప్ కి విశేషాదరణ

ఖమ్మం, జూన్ 30 ( విజన్ ఆంధ్ర ): నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్ బీఎస్ఎల్) నుంచి వచ్చిన భీమ్ పేమెంట్స్ యాప్ గత 12 నెలల్లో బలమైన వృద్ధిని నమోదు చేసింది. ఈ సందర్భంగా ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్బీఎస్ఎల్) మేనేజింగ్ డైరెక్టర్ లలిత నటరాజ్ మాట్లాడుతూ జూన్ 2025 నుండి మే 2026 వరకు ఈ యాప్‌లో జరిగిన లావాదేవీల పరిమాణం మూడు రెట్లకు పైగా పెరిగిందని, యాప్‌లో నెలవారీ లావాదేవీల సంఖ్య జూన్ 2025లో 7.964 కోట్ల (79.64 మిలియన్లు) నుండి మే 2026 నాటికి 24.4 కోట్ల (244 మిలియన్లు) లావాదేవీలకు పెరిగిందన్నారు. మే 2026లో ఈ వేదిక ద్వారా మొత్తం రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలు ప్రాసెస్ చేయబడ్డాయి. ఇది దేశవ్యాప్తంగా రోజువారీ చెల్లింపుల కోసం డిజిటల్ చెల్లింపుల వినియోగం పెరుగుతున్నదానికి నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ వృద్ధి దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ధోరణిని ప్రతిబింబిస్తోందన్నారు. జూన్ 2025 నుండి మే 2026 వరకు లావాదేవీల పరిమాణం మూడు రెట్లు పెరిగింది. మే 2026లో రాష్ట్రంలో ఈ వేదికపై జరిగిన వ్యాపారుల (మర్చంట్) లావాదేవీలలో కిరాణా సరుకుల విభాగం 23.9 శాతం వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఫుడ్ అవుట్‌లెట్లు 18.1 శాతం మరియు క్విక్ కామర్స్ 11.6 శాతం వాటా సాధించాయన్నారు. ఇతర ముఖ్యమైన విభాగాల్లో డెయిరీ మరియు బేకరీలు (3.2శాతం), ఇంధన కేంద్రాలు (2.8 శాతం ), ఈ-కామర్స్ (2.2 శాతం ), మరియు ప్రభుత్వ సేవలు (2.0 శాతం) ఉన్నాయని, ఇవి రోజువారీ ఖర్చుల్లో డిజిటల్ చెల్లింపుల ప్రాధాన్యం మరింత పెరుగుతున్నదన్ని సూచిస్తున్నాయన్నారు. అలాగే, రాష్ట్రంలో యూపీఐ లైట్ మరియు రూపే క్రెడిట్ కార్డ్ ఆన్ యూపీఐ వంటి వినూత్న చెల్లింపు సౌకర్యాల వినియోగం కూడా పెరుగుతోందని, ఇది వినియోగదారులు మరింత సులభమైన, నిరంతరాయమైన మరియు క్రెడిట్ ఆధారిత చెల్లింపు ఎంపికలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారని సూచిస్తోందన్నారు. తెలంగాణలో భీమ్ పేమెంట్స్ యాప్ సాధించిన బలమైన వృద్ధి, డిజిటల్ చెల్లింపులు ప్రజల రోజువారీ జీవితంలో మరింతగా భాగమవుతున్నాయనే విషయాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ముఖ్యంగా, కిరాణా సరుకులు, ఫుడ్ అవుట్‌లెట్లు మరియు క్విక్ కామర్స్ వంటి విభాగాల్లో జరుగుతున్న లావాదేవీలు ఈ వృద్ధికి ప్రధాన కారణంగా ఉండటం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది. ఇది సాధారణ రోజువారీ ఖర్చుల కోసం డిజిటల్ చెల్లింపుల వైపు వినియోగదారులు మరింతగా మొగ్గు చూపుతున్నారని సూచిస్తోంది. వినియోగదారులు మరింత సౌకర్యవంతమైన చెల్లింపు అనుభవాలను స్వీకరిస్తున్న ఈ సమయంలో, ప్రతి ఒక్కరికీ సులభమైన, నిరంతరాయమైన మరియు అందుబాటులో ఉండే పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై మేము దృష్టి సారిస్తున్నాము" అని తెలిపారు.



## ఘనంగా రాజ్యాతాండ ప్రధానోపాధ్యాయుడికి వీడ్కోలు

**- ప్రతి ఒక్క ఉద్యోగస్తునికి పదవి విరమణ ఉంటుంది**

**ఎంఈఓ దీప్లా రాథోడ్**

చిన్న శంకరంపేట మండలంలోని ఎంపీపీఎస్ రాజ్యాతాండ ప్రధానోపాధ్యాయులు ఆర్ వి లక్ష్మణ స్వామి ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమం మండల విద్యా వనరుల కేంద్రం చిన్న శంకరంపేటలో మండల విద్యాధికారి దీప్లారాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతిఒక్క ఉద్యోగికి పదవీవిరమణ తప్పనిసరిగా ఉంటుందని లక్ష్మణస్వామి నిస్వార్థంగా పూర్తిగా అంకిత భావంతో తన వృత్తి ధర్మం తప్పకుండా పనిచేసాడని ఇలాంటి నిస్వార్థం పూరిత ఉపాధ్యాయులను చాలా అరుదుగా చూస్తుంటామని అందులో లక్ష్మణ స్వామి ఒక మెట్టు పైనే ఉంటారని కొనియాడారు. అదేవిధంగా ఎంఈఓ లక్ష్మణస్వామి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు శివప్రసాద్ ,నరేష్, పరమేశ్వర్, హరిబాబు, పోచయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

చిలిపిచేడ్ జూన్ 30 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు చిలిపిచేడ్ మండలానికి నూతన తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన మండలాల్లో గత ఏడు సంవత్సరాలుగా అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించి రాష్ట్రవ్యాప్తంగా 107 మండలాలకు 2.25 కోట్ల రూపాయలతో ప్రతి మండలానికి నూతన శాశ్వత భవనాలను నిర్మించుటకు జీవో జారీ చేయడం జరిగిందని అందులో చిలిపిచేడ్



మండలం ఉండడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సుధాకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు పాండరీ మాజీ ఎంపీపీ వినోదుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభరస్వామి, సర్పంచులు రాజేందర్ రెడ్డి, దుర్గాచలం, ఆనంద్, శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, గ్యాలబోయిన నర్సింలు, విట్టల్, వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు**

బాన్సువాడ జూన్ 30 (విజన్ ఆంధ్ర ). మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు మాట్లాడుతూ. ఎన్నికల సందర్భం గా ఏజెన్సీ కార్మికులకు పదివేల రూపాయలకు గౌరవ వేతనం పెంచుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వమే మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు గుడ్లు వంట గ్యాస్ సరఫరా చేయాలని మరియు సకాలం లో బిల్లులు చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో మంద శంకర్, అనిల్, విజయలక్ష్మి, సుజాత, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో లక్నారం ప్రభుత్వ పాఠశాల కిచెన్ షెడ్

**- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం**

**- కిచెన్ షెడ్ పై అధికారులు ఇంత నిర్లక్ష్యమా**

**- ప్రమాదాలు జరుగుతూనే పట్టించుకుంటారా, లేకుంటే పట్టించుకోరా**

తెలకపల్లి రిపోర్టర్ విజన్ ఆంధ్ర జూన్ 30 మంగళవారం : నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని లక్నారం గ్రామ పంచాయతీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కిచెన్ షెడ్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. మధ్యాహ్న భోజనం తయారు చేసే కిచెన్ షెడ్‌లో గోడలు పగుళ్లు ఏర్పడి, పైకప్పు నల్లగా కాలిపోయి, ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదకర పరిస్థితి నెలకొందని, కిచెన్ లోపల పొగ మరకలు, తేమ, పగిలిన గోడలు, అస్తవ్యస్తంగా ఉన్న సామగ్రి స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇలాంటి ప్రమాదకర భవనంలోనే ప్రతిరోజూ చిన్నారులకు మధ్యాహ్న భోజనం సిద్ధం చేయడం విద్యార్థుల భద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తోంది. వర్షాకాలం నేపథ్యంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు పలుమార్లు



గ్రామపంచాయతీ, విద్యాశాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ముందస్తుగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తెలకపల్లి మండలం లోనే లక్నారం ప్రభుత్వ కిచెన్ షెడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని గ్రామ నాయకులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. స్కూల్లో ఏదైనా ప్రోగ్రాం జరిగినప్పుడు నాయకులు స్కూలుకు సంబంధించిన ఏ విషయమైనా విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకునే నాయకులే కరువు అయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తి మాటలే తప్ప స్కూల్ కిచెన్ షెడ్డు ఏ మాత్రం కంటికి కనబడదని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ కిచెన్ షెడ్‌ను వెంటనే వినియోగం నుంచి తొలగించి, తాత్కాలికంగా సురక్షితమైన ప్రదేశంలో మధ్యాహ్న భోజనం తయారు చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అలాగే కొత్త కిచెన్ షెడ్ నిర్మాణానికి అత్యవసరంగా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. "ప్రమాదం జరిగాక చర్యలు కాదు... ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు తదితర గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.



## ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న SIR

రేవల్లి జూన్ 30 ( విజన్ ఆంధ్ర ): రేవల్లి మండలంలోని రాయిపాకుల గ్రామంలో ఓటర్ల ప్రత్యేక సర్వే మరియు నూతన ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా, ఈ రోజు 30-06-2026 మంగళవారం గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర 309 మరియు 311 రెండు బూత్ పరిధిలో గల ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి ఓటు క్రమబద్ధీకరణ పై అవగాహన కల్పిస్తూ, సంబంధిత పత్రాలను కుటుంబంలోని కుటుంబ సభ్యులకు దీనా లు కరుణ రజిత అందించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో మన గ్రామ గ్రామ సర్పంచి వార్డ్ మెంబర్లు నరేష్ శేషమ్మ గారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ కుమారు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంపై +. కర్ణ దీనా నరేష్ ప్రజలకు తగు సూచనలు సలహాలు ఇస్తూ వచ్చే నెల 24 వరకు సమయం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ మీ యొక్క ఫారం ను తప్పులు లేకుండా పిల్ చెయ్యాలని తెలియజేస్తూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

దయచేసి గ్రామ ఓటర్లకు ముఖ్య సమాచారమేమనగా మీకు దీనా లు అందించిన పత్రములను వారు సూచించిన విధంగా అవగాహన చేసుకొని తప్పులు కొట్టి వెతలు లేకుండా జాగ్రత్తగా పత్రమును నింపవలసిందిగా కోరుతూ, మిద్దె రాములు బందరాయిపాకుల, గౌరీదేవిపల్లి నాగపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ దీనా 2ల ఇంఛార్జ్ రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ వాజ సెల్ అధ్యక్షులు.

## చేపల వేటకు విరామము

కడప,జూన్30 : వైఎస్ఆర్ కడప జిల్లాలోని వ్యక్తిగత లైసెన్సులు జారీ చేయు జలాశయములు అనగా గండికోట, బ్రహ్మసాగర్ జలాశయాలు మరియు సోమశిల వెనుక జలాలలో చేపల సహజ సంతానోత్పత్తి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు (62 రోజులు) చేపల వేట పూర్తిగా నిషేధించబడినదని మత్స్య శాఖ ఉపసంచాలకులు కుచలపాటి నాగయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిషేధ కాలంలో ఏ వ్యక్తి అయిన పై జలాశయాలలో చేపల వేట నిర్వహించినా లేదా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని కాబట్టి, లైసెన్స్ దారులు మరియు ప్రజలు నిషేధ కాలంలో చేపల వేటకు వెళ్లకుండా సహకరించగలర ని తెలిపారు

# బీఎస్పీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఎస్పీ నాయకులు

రేవల్లి జూన్ 30 ( విజన ఆంధ్ర ) : రేవల్లి మండలం తల్పునూరు గ్రామం, వనపర్తి జిల్లా తెలంగాణ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ జన్మదిన వేడుకలను గ్రామ బూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా బీఎస్పీ అధ్యక్షులు మిద్దె మహేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కె. మధు హాజరయ్యారు.

జిల్లా అధ్యక్షులు మిద్దె మహేష్ మాట్లాడుతూ, బహుజన సమాజ్ పార్టీ సుప్రీమ్ బెహన్ జీ మాయావతి నాలుగు సార్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతే బీఎస్పీ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన పార్టీ బహుజన సమాజ్ పార్టీయేనని,



రాష్ట్ర స్థాయి నుంచి పూర్తి మద్దతు ఉందని, త్వరలోనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు మరియు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోస్త్ విద్యార్థులు అప్రమత్తం కావాలి

### - ప్రిన్సిపాల్ డా. పి. రాములు

బిజినపల్లి రిపోర్టర్ విజన్ ఆంధ్ర జూన్ 30 : మండలం పాలెంలోని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్)లో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, దోస్త్ ద్వారా సీట్లు పొందిన విద్యార్థులు నిర్ణీత గడువులోపు సెల్ఫ్ రిపోర్టింగ్ మరియు కళాశాల రిపోర్టింగ్ ప్రక్రియలను పూర్తి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాములు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దోస్త్ మూడో విడతలో సీట్లు పొందిన విద్యార్థులు జూలై 2, 2026లోపు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. గడువు ముగిసిన అనంతరం సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం ఉండదని, అందువల్ల విద్యార్థులు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మొదటి, రెండో మరియు మూడో విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు జూలై 4, 2026లోపు కళాశాలకు స్వయంగా హాజరై కాలేజ్ కన్ఫర్మేషన్ (సిసి) ఓటీపీ ధృవీకరణ పూర్తి చేసి తమ ప్రవేశాన్ని ఖరారు చేసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులోపు



కళాశాలలో రిపోర్టింగ్ పూర్తి చేయని విద్యార్థులు తమకు కేటాయించిన సీటును కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థులు తమ అసలు విద్యార్హత ధ్రువపత్రాలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (టిసి), మార్కుల మెమోలు, అవసరమైన ఇతర పత్రాలతో కళాశాలకు హాజరై అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ డా. పి. రాములు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్మూర్ పట్టణ కేంద్రంలో తీవ్ర విషాదం ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆత్మహత్య

ఆర్మూర్ జూన్ 30 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో కె.వి.ఆర్ కాలనీ లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది మానసిక ఒత్తిడి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు నిజాంబాద్ లోని మెడికవర్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు ఆర్మూర్ టౌన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కె.వి.ఆర్ కాలనీకి చెందిన కామిని గౌతమి ( 37) ఆమె మానసిక ఒత్తిడికి లోనై ప్రతిసారి భర్త పాల్ల రాజుతో నేను బ్రతకను అని చాలాసార్లు చెప్పేదని భర్త లేని సమయం చూసి ఆమె యాసిడ్ తాగి ఆత్మహత్య చేసుకుందని పోలీసు వివరించారు ఆర్మూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు



# ఉద్యోగ విరమణ చేసిన అదనపు కలెక్టర్‌కు ఘనంగా వీడ్కోలు

### - లికలెక్టరేట్ లో అట్టహాసంగా సన్మాన మహోత్సవం

నిజామాబాద్, జూన్ 30 :( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా విధులు నిర్వర్తిస్తూ, మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన ఎస్.కిరణ్ కుమార్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సన్మాన మహోత్సవం నిర్వహించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఉద్యోగ విరమణ చేస్తున్న అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపిక బహూకరించారు. అదనపు కలెక్టర్ గా కిరణ్ కుమార్ అందించిన సేవలను కొనియాడారు.

ఎంతో సమర్థత కలిగిన అధికారి పదవీ విరమణ చేస్తుండడం జిల్లా యంత్రాంగానికి ఎంతో లోటు అని అన్నారు. తన మొదటి పోస్టింగ్ భద్రాద్రి జిల్లాలో ట్రైనీ కలెక్టర్ గా ఇదివరకు కిరణ్ కుమార్ తో కలిసి పని చేశానని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తాను కలెక్టర్ గా కొనసాగుతున్న నిజామాబాద్ జిల్లాలో ఆయన పదవీ విరమణ చేయడం కాకతాళీయం అన్నారు. ఎంతో ఒత్తిడితో కూడుకుని



ఉండే రెవెన్యూ శాఖలో డీఆర్ఓగా, అదనపు కలెక్టర్ గా ఎంతో సమర్థంగా విధులు నిర్వహించారని, ప్రత్యేకించి నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోలు, రెవెన్యూ శాఖా పరమైన అంశాలలో ఒత్తిడికి గురి కాకుండా ఓపికతో బాధ్యతాయుతంగా పని చేశారని కొనియాడారు. ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని, ముప్పై సంవత్సరాలకు పైగా వివిధ హోదాలలో ఎలాంటి రిమార్కు లేకుండా సేవలు అందించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. అనేక సందర్భాల్లో కుటుంబ సభ్యులతో సమయం గడిపే అవకాశం లేకుండా ఉద్యోగులు విధి నిర్వహణలో నిమగ్నం కావాల్సి వస్తుందని అన్నారు.



పదవీ విరమణ చేస్తున్న అదనపు కలెక్టర్, వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నచ్చిన వ్యాపకాన్ని ఎంచుకుని మానసిక ప్రశాంతతతో, కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్లాదకరమైన జీవనం గడపాలని ఆకాంక్షించారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భుజంగరావు మాట్లాడుతూ, ఉన్నత హోదాలో కొనసాగినప్పటికీ ఉద్యోగులతో కిరణ్ కుమార్ ఎంతో సౌమ్యంగా, స్నేహభావంతో మెలిగేవారని అన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో అదనపు కలెక్టర్ గా తాను సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పూర్తి సహకారం అందించారని కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, ట్రైనీ ఆర్డీఓ సందీప్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలి

**- ఓటర్లకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జూన్ 30 మంగళవారం : నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రతి ఓటరికి బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌ఓలు) ద్వారా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని రానున్న రెండు రోజుల్లో తప్పనిసరిగా పూర్తిచేయాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ తహసీల్దార్లను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసీల్దార్లతో జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ పురోగతిపై మండలాల వారీగా పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందేలా బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయాలని, ఈ ప్రక్రియను రానున్న రెండు రోజుల్లో పూర్తిచేయాలని, స్థానికంగా ఉండే రాజకీయ పార్టీల ప్రతినిధుల సహాయ సహకారాలను తీసుకొని ప్రక్రియను వేగవంతంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా, వాటిని సక్రమంగా పూరించి నిర్ణీత గడువులోగా తిరిగి స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లకు ఫారం నింపే విధానం, అవసరమైన పత్రాల వివరాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి బీఎల్‌ఓ రోజువారీ పురోగతిని సంబంధిత తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా నమోదు ప్రక్రియలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు.

ఎస్ఐఆర్ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, ఓటరు జాబితాను సంపూర్ణంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు రెవెన్యూ, ఎన్నికల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా 7,31,632 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 4,82,116 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారంలను బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయడం జరిగిందని, జిల్లాలో 65.9 శాతం పంపిణీ ప్రక్రియ పూర్తి అయిందని రానున్న రెండు రోజుల్లో 100% పంపిణీ ప్రక్రియను పూర్తి చేసి ఓటర్లు నమోదు ప్రక్రియను పూర్తి చేసిన వెంటనే తీసుకొని రోజువారీగా డేటాను ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, డిఆర్ఓ పాండు,ఆర్డీవోలు, బన్సీలాల్, జనార్దన్ రెడ్డి, యాదగిరి తహసీల్దార్లు, ఎన్నికల శాఖ అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నగర్ కాలనీ రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలి

**- అమృత్ సరోవర్ పనుల నిర్లక్ష్యంపై ఆవేదన**

**- ప్రమాదకరంగా మారిన రహదారులు**

**- మున్సిపల్ కమిషనర్ కు కాలనీవాసుల వినతి**

గజ్వేల్, 30 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలోని ప్రధాన కాలనీ అయిన అయ్యప్ప నగర్ కాలనీలో దెబ్బతిన్న రోడ్లను వెంటనే పునరుద్ధరించి, సీసీ రోడ్లుగా మార్చాలని కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కాలనీవాసులతో కలిసి మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బండ్ల స్వామి మాట్లాడుతూ... కాలనీలోని గజ్వేల్ ప్రాంతంలో 'అమృత్ సరోవర్' పైప్‌లైన్ పనుల కోసం రాజీవ్ పార్క్ రోడ్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రహదారిని ఒకవైపు డ్రిల్లింగ్ మిషన్ తో తవ్వేసి, పనులు పూర్తయిన తర్వాత అలాగే వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్థానిక కౌన్సిలర్, కాంట్రాక్టర్ల దృష్టికి తీసుకెళ్లగా, వారు మొక్కుబడిగా ఎర్రమట్టి పోసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ రోడ్డంతా బురదమయంగా మారిందని, దీనివల్ల కాలనీవాసులు, రాజిరెడ్డి పల్లి గ్రామస్తులు, పార్కుకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే పలువురు వాహనదారులు స్కిడ్ అయ్యి కిందపడి ప్రమాదాల బారిన పడ్డారని పేర్కొన్నారు.గత మూడేళ్లుగా మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకుంటున్న అయ్యప్ప నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టలేదు, వెంటనే పనులు ప్రారంభించాలి. కాలనీలోని ప్రధాన వీధులతో పాటు అంతర్గత గల్లీలన్నీ బురదమయంగా మారి, గుంతలు పడ్డాయి. వాటన్నింటినీ సీసీ రోడ్లుగా మార్చాలి. గత మున్సిపల్ పాలకవర్గం ఇండ్లు, ప్లాట్లు ఉన్నచోటే సీసీ రోడ్లు వేసి, జనాలు నివసించే ప్రాంతాలను నిర్లక్ష్యం చేసింది. ఈసారి బడ్జెట్‌లో అయ్యప్ప నగర్ కాలనీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిధులు కేటాయించాలి.

అధికారుల సానుకూల స్పందన:

కాలనీ వాసుల సమస్యల పై మున్సిపల్ చైర్మన్, కమిషనర్ సానుకూలంగా స్పందించారని, వెంటనే అధికారులను పంపి పరిశీలన చేయించి, మరమ్మతు పనులు చేపడతామని హామీ ఇచ్చారని స్వామి తెలిపారు. ఒకవేళ అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు పనులు చేపట్టకపోతే, కాలనీవాసులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, ప్రధాన కార్యదర్శి మోతే వీరారెడ్డి, కోశాధికారి అలివేలు నారాయణరెడ్డి, కాలనీ సభ్యులు ఒగ్గు మల్లేశం, ఎంకన్నగారి గోపాల్ రెడ్డి, గురప్ప గారి శ్రీరాములు, రేకుల కృష్ణారెడ్డి, బుస్స పండరి, కొట్టాల యాదగిరి, రంగు శ్రీనివాస్, కోల సూర్యారావు, కాశిరెడ్డి బాల్ రెడ్డి, నాగరాజు, గుజ్జేటి కిరణ్, మారుపల్లి సంజయ్, కాశిరెడ్డి సాయి చరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# కిష్టాపురంలో కొత్త బోరు ఏర్పాటు..

**– తాగునీటి సమస్యకు పరిష్కారం**



చేవెళ్ల, జూన్ 30 (విజన్ ఆంధ్ర): గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని నాంచారి గ్రామ పంచాయతీ సర్పంచ్ పులుమామిడి అశోక్ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామ పంచాయతీ కిష్టాపురం గ్రామంలో కొత్త బోరు ఏర్పాటు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పులుమామిడి అశోక్ మాట్లాడుతూ... గ్రామంలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త బోరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హామీల అమల్లో కాంగ్రెస్ ఫెయిల్ హరీశ్‌రావు ఫైర్

**- వాసవి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల సమావేశం, కాంగ్రెస్‌పై విమర్శల వర్షం**

**- రైతు రుణమాఫీ, భరోసా, బోనస్‌లపై కాంగ్రెస్ మాట తప్పిందని మండిపాటు**

**- రైతు ఆశీర్వాద సభను వంచన సభగా అభివర్ణించిన మాజీ మంత్రి**

**- పాలమూరులో 14 స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందని హరీశ్‌రావు ధీమా**

**- ఎస్ఐఆర్, సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు దిశానిర్దేశం**

జడ్చర్ల, జూన్ 30, (విజన్ ఆంధ్ర): అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. పట్టణంలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. సభ్యత్వ నమోదు, ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు కూడా ఈ సందర్భంగా జరిగింది. రైతులు, విద్యార్థులు, పేదలకు ఇచ్చిన మాటలను కాంగ్రెస్ పూర్తిగా గాలికి వదిలేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణ ఉద్యమాన్ని, రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పాత్రను ప్రశ్నించే హక్కు కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. రాజీనామా చేయాల్సిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి జిరాక్స్ కాగితం ఇచ్చి



తప్పించుకున్న చరిత్రను గుర్తు చేశారు. 2009లో టికెట్ రాకున్నా పార్టీ కోసం లక్ష్మారెడ్డి నిబద్ధతతో పనిచేసి కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించారని కొనియాడారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ నిర్వహిస్తున్న రైతు ఆశీర్వాద సభ అసలు రైతుల వంచన సభ అని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, రైతు భరోసా నిధులు వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, పంటలకు బోనస్ ఇవ్వలేదని లెక్కలతో సహా వివరించారు. బీఆర్ఎస్ పాలనలో 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బీమా, రైతు బంధుతో పాటు రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కానీ ఇప్పుడు రైతు బీమా ఆగిపోయిందని, కరెంటు కోతలు మొదలయ్యాయని, ధాన్యం అమ్ముకోవడానికి రైతులు అవస్థలు పడుతున్నారని విమర్శించారు.

పాలమూరు జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులను పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. మిడ్జిల్‌కు సాగునీరు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. వలసల జిల్లాగా ఉన్న పాలమూరును వలసలు ఆగే జిల్లాగా మార్చామని తెలిపారు. కానీ కాంగ్రెస్ మూడేళ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదని, కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటాను కాపాడటంలో విఫలమైందని ఆరోపించారు. ఫీజు బకాయిలు ఇవ్వకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, పింఛన్లు పెంపు హామీని కూడా తుంగలో తొక్కారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలు అందరూ కాంగ్రెస్ పాలనలో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో పాలమూరులోని 14 స్థానాల్లో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని, రాష్ట్రంలో మళ్లీ గులాబీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం మహమ్మద్ హలీ, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్, నాయకులు మురళి, యాదయ్య, లక్ష్మి, రాంమోహన్, ప్రణీల్ చందర్, విజయ్, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుందుగల్ వార్డులో సమస్యలపై కమిషనర్ శ్రీజన ప్రత్యేక దృష్టి

-'వన్ వార్డ్ ఎవరీ డే' కార్యక్రమంలో విస్తృత పర్యటన
-స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్
-రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం
-ఇంటి నంబర్లు, పన్ను తగ్గింపు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశం
-వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలకు సూచనలు
-ఆక్రమణల తొలగింపు, ఖాళీ స్థలాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
-అధికారులతో కలిసి వార్డు అభివృద్ధి పనుల సమీక్ష

దుందుగల్, జూన్ 30 (విజన్ ఆంధ్ర): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. శ్రీజన, ఐఏఎస్ మంగళవారం “వన్ వార్డ్ ఎవరీ డే” కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని దుందుగల్ సర్కిల్-59లో ఉన్న వార్డు నంబర్-296లో విస్తృతంగా పర్యటించారు. వార్డులో నెలకొన్న పలు సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా కె.వి.ఆర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, నాగులూరు గ్రామానికి కొత్త రహదారి ఏర్పాటు, దుందుగల్ గ్రామంలో ఇంటి నంబర్ల జారీ, పన్ను తగ్గింపు ప్రక్రియను వేగవంతం చేయడం, ఐఏఆర్ఈ కళాశాల నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించారు. అలాగే సంబేర్పూర్ గ్రామంలో పారిశుధ్య నిర్వహణ మెరుగుదల, ఖాళీ స్థలాల్లో చిన్నారుల కోసం ఆట వస్తువుల ఏర్పాటు, దుందుగల్ ఎస్సీ బస్తీలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆటంకంగా ఉన్న ఆక్రమణల తొలగింపు, గగిలాపూర్ సర్వే నంబర్-214లో స్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మాణం, దుందుగల్ గ్రామంలో అవసరమైన ప్రాంతాల్లో కొత్త సీసీ రోడ్ల నిర్మాణంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సేవా స్థాయి ఒప్పందం (ఎస్ఎల్ఏ) నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిరంతరం పర్యవేక్షిస్తూ సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. ఇంటి నంబర్ల జారీ, పన్ను తగ్గింపు దరఖాస్తుల పరిష్కారం, ఇంజనీరింగ్ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాలను గుర్తించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ఏఎల్ఓ ప్రణాళికలను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరణ్, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి. శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ పాపమ్మ, ఎస్‌డబ్ల్యూఎం డిప్యూటీ ఇంజనీర్ అన్వేష్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, ఏఎంసీ లక్ష్మయ్య, అసిస్టెంట్ ఇంజనీర్లు బి. సురేందర్ నాయక్, అశోక్ కుమార్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## డూప్లికేట్ ఓట్లకు సీట్లకు కేరాఫ్ అడ్రస్ కల్వకుంట్ల కుటుంబం

### రెడ్డి శ్రీను ముదిరాజ్

దౌల్తాబాద్ జూన్ 30(విజన్ ఆంధ్ర ) : కల్వకుంట్ల కవితమ్మ బీజేపీ ఏజెంట్ గా మాట్లాడుతున్నావ్ కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట నిజమైన అభిమానంతో మా రేవంత్ అన్న విజయం అన్నారు. దొంగ ఓట్లకు బ్రాండ్ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బి ఆర్ ఎస్ బిజెపి టిఆర్ఎస్ (కవిత) ఒక గూటి పక్షులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చంద్రప్ప కొండా గోపాల్ మహిపాల్ అశోక్ గౌడ్ కిష్టప్ప భాస్కర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఖమ్మం డీఈఓ కె. రవిబాబు



కల్లూరు,జూన్30(విజన్ అంధ్ర ) : ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఖమ్మం డీఐఈఓ కె. రవిబాబు మంగళవారం సందర్శించారు. విద్యార్థుల నమోదు శాతంపై ఆరా తీసి, చేరికలు పెంచేందుకు కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేముల శేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల పై అవగాహన సదస్సు

బోనకల్, జూన్ 30 (విజన్ ఆంధ్ర) మండల పరిధిలో జానకిపురం గ్రామంలో నేడు సాంఘిక సంక్షేమ కులము వారి ఆధ్వర్యంలో పౌర హక్కుల అవగాహన సదస్సు కు సభ అధ్యక్షులు సర్పంచ్ కర్లకుంట సులోచన ముఖ్య అతిథులు డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మణ్ మాట్లాడుతూ. ఈ సమాజంలో ప్రతి పౌరులకు కూడా రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు గలవు షెడ్యూల్ కులములవారు సమాజంలో వివిధ రుగ్మతలు గురవుతున్నటువంటి సందర్భాలలో పౌరులు తమ విధులు హక్కులను ఎలా వినియోగించుకోవాలి తెలుపుతూ షెడ్యూల్ కులముల వారికి ఎస్సీ ఎస్టీ ఆక్ట్ ఒక రక్షణ కవచం లాంటిదని అలాంటి గల రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను అవగాహన చేసుకుని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె శ్రీనివాస్ సోషల్ వెల్ఫేర్ వార్డెన్ కె వెంకటేశ్వర్లు, జిపిఓ కరిముల్లా బోనకల్ వార్డెన్ వినోద ,జానకిపురం క్లస్టర్ హెడ్ కానిస్టేబుల్ వాల్య, కర్లకుంట దావీదు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ సేవలకు ఘన వీడ్కోలు

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. అమరేందర్ సేవలు చిరస్మరణీయం**

**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) జూన్ 30 మంగళవారం : భగవద్గీత గీత సారాంశం శ్రీకృష్ణుడు అర్జునుడితో స్థితప్రజ్ఞతపై వివరించే అంశాన్ని మరాఠీలో చదివి వినిపించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ నాగర్‌కర్నూల్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి. అమరేందర్ ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందుతున్న అదనపు కలెక్టర్ పి. అమరేందర్‌ను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి, పుష్పగుచ్ఛం సమర్పించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఆర్డీవోలు తాహసిల్దార్లు రెవెన్యూ అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అమరేందర్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ....ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఒక విధి నిర్వహణ మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశం అని అన్నారు. అలాంటి అవకాశాన్ని పి. అమరేందర్ అత్యంత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో వినియోగించుకున్నారని కొనియాడారు. రెవెన్యూ శాఖలో ఆయనకు ఉన్న అపారమైన అనుభవం, చట్టాలపై ఉన్న పట్టు, సమస్యల పరిష్కారంలో చూపిన సమర్థత జిల్లా పరిపాలనకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. జిల్లాలో క్లిష్టమైన రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అమరేందర్ అందించిన సూచనలు, సలహాలు ఎంతో విలువైనవని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చట్టబద్ధంగా, పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఆయన



ఎల్లప్పుడూ ముందుండేవారని అన్నారు. ఇలాంటి అనుభవజ్ఞుడైన అధికారి పదవీ విరమణ పొందడం జిల్లా యంత్రాంగానికి ఒక లోటేనని పేర్కొంటూ, ఆయన సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు.

అమరేందర్‌తో కలిసి పనిచేసిన అనుభవాలను కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పలు సందర్భాల్లో తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో ఎదురైన అనుభవాలను అమరేందర్ తనతో పంచుకున్నారని, అవి పరిపాలనలో ఎంతో ఉపయోగపడే విషయాలని తెలిపారు. యువ అధికారులకు మార్గదర్శకంగా నిలిచే వ్యక్తిత్వం ఆయనదని కొనియాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ భగవద్గీతలోని శ్రీకృష్ణ పరమాత్మ అర్జునునికి ఉపదేశించిన జీవన సారాన్ని ప్రస్తావించారు. భగవద్గీతలో స్థితప్రజ్ఞత, సమత్వ భావన, నిష్కామ కర్మ, ధర్మబద్ధమైన విధి నిర్వహణ గురించి వివరించే శ్లోకాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మరాఠీ భాషలో చదివి వినిపించారు. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమతుల్య మనస్సుతో, ధర్మాన్ని అనుసరిస్తూ బాధ్యతలను నిర్వర్తించే వ్యక్తే నిజమైన స్థితప్రజ్ఞుడని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులు కూడా అదే భావనతో ప్రజాసేవ చేయాలని సూచించారు.

పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవా భావానికి ఎప్పటికీ ముగింపు ఉండదని కలెక్టర్ అన్నారు. ఉద్యోగ జీవితంలో సంపాదించిన అనుభవం, విలువలు, పరిపాలనా నైపుణ్యాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు.

పదవీ విరమణ అనంతరం కూడా అమరేందర్ తన అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా అందించాలని ఆకాంక్షించారు.

అదనపు కలెక్టర్ అమరేందర్ కుటుంబ సభ్యులకు వారి స్నేహితులకు కలెక్టరే ఈ సందర్భంగా
అభినందనలు తెలిపారు.

పదవీ విరమణ పొందిన అదనపు కలెక్టర్ పి. అమరేందర్ మాట్లాడుతూ.....,

నాగర్ కర్నూలు జిల్లాలో ఒక ఏడాదిన్నర కాలం అదనపు కలెక్టర్గా బాధ్యతలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

జిల్లాలో పనిచేయడం సంతృప్తినిచ్చిందని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, పాత్రికేయులు సహకరించినందుకు వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ సేవలో గడిపిన ప్రతి రోజు తనకు ఒక విలువైన అనుభవమని అన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి, తనతో కలిసి పనిచేసిన అధికారులు, సహోద్యోగులు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో ప్రతి ఒక్కరి సహకారం తనకు ఎంతో బలాన్నిచ్చిందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో పలువురు వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్, వికారాబాద్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకటాచారి, నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు మాట్లాడుతూ..., అమరేందర్ అత్యంత సౌమ్య స్వభావం కలిగిన, అందరికీ అందుబాటులో ఉండే అధికారి అని కొనియాడార...

పారిశుధ్య నిర్వహణ

# పకడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

మందమర్రి, జూన్ 30 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం మందమర్రి మున్సిపల్ పరిధిలోని చత్లపూర్ గ్రామంలో గల డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు,ఇతర అధికారులతో కలిసి సందర్శించి డంపింగ్ యార్డ్, ఘన వ్యర్థాల నిర్వహణ విధానాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,ప్రతిరోజు తడి,పొడి చెత్తను ఇంటింటి నుండి తప్పనిసరిగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని,వ్యర్థాల నిర్వహణలో మెరుగైన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి ఇటీవల అకౌంట్స్ విభాగంలో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని,కార్యాలయ భద్రత,నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. కార్యాలయ ఆవరణలో మీ-సేవ కేంద్రాన్ని సందర్శించి సేవలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రభుత్వ సేవలు నిమిత్తం మీ సేవా కేంద్రానికి వచ్చే ప్రజలకు పారదర్శకమైన,వేగవంతమైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ వసంత్,పర్యావరణ ఇంజనీర్ గోపికృష్ణ,రెవెన్యూ అధికారి కృష్ణ ప్రసాద్, మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పరస్పాడ(కె) గ్రామంలో ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ

- గ్రామంలో తాగునీటికి శాశ్వత పరిష్కారంలి
- గంజాయి, గుడుంబా, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- విద్య, ఆరోగ్యం, అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



గాదిగూడ, జూన్ 30(విజన్ ఆంధ్ర):మండలంలోని పరస్పాడ(కె) గ్రామంలో తాగునీటి సమస్యను గుర్తించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక చొరవతో ఉచిత ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేసి మంగళవారం గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు.గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు ఆదివాసీ సంప్రదాయాల నడుమ డప్పు వాయిద్యాలతో జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికారు.గతంలో తీవ్రమైన క్లోరినేషన్ సమస్య కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న తమ గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు అందించే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు జిల్లా పోలీస్ శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల సమక్షంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ ఆరో ప్లాంట్ ను గ్రామ పెద్దల తో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.తదుపరి మహిళలు నీటిని తీసుకొని మొదటగా గ్రామంలో ఉన్న శివాలయంలో అభిషేకం నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఆర్వో ప్లాంట్‌ను బాధ్యతాయుతంగా నిర్వహించుకోవాలని, ప్రతి కుటుంబం శుద్ధి చేసిన తాగునీటినే వినియోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.అదేవిధంగా గ్రామ ప్రజలు, యువత గంజాయి గుడుంబా ఇతర మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, గంజాయి సాగు రవాణా విక్రయం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.గంజాయి సాగు చేసిన వారి పేర్లను ప్రభుత్వానికి నివేదించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిలిపివేయాలని సిఫార్సు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. యువత చదువుపై పూర్తి దృష్టి సారించి ఉన్నత విద్యను అభ్యసించాలని,ఉద్యోగ,వ్యాపార,వ్యవసాయ రంగాల్లో రాణించి కుటుంబంతో పాటు గ్రామాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యాభ్యాసం వైపు ప్రోత్సహించాలని కోరారు. రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. మూఢనమ్మకాలు బాబాలు ఫకీర్ల మాయమాటలను నమ్మకుండా అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వ లేదా ప్రైవేట్ అర్హత కలిగిన వైద్యులను మాత్రమే సంప్రదించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అనవసరంగా టాబ్లెట్లను మందులను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున వాటి వాడకాన్ని నియంత్రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్,నార్నూర్ సీఐ బి. అంజమ్మ, గాదిగూడ ఎస్ఐ రమ్య,గ్రామ సర్పంచ్ మర్సకోల లక్ష్మణ్,సార్ మేడి దౌలత్ రావు,గ్రామ పెద్ద సిడం మారు,సిడం పైకు పటేల్,ఉయిక చిన్న కేశవ్, సిడం జంగు,మెస్రం పైకు,కోరేంగా కేశవ్ కారోబారి,గ్రామ ప్రజలు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూరారం గ్రామంలో షబ్బీర్ మియా మృతికి నివాళులర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్



సదాశివపేట: విజన్ ఆంధ్ర : సదాశివపేట మండలంలోని సూరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నజీర్ పటేల్ తండ్రి షబ్బీర్ మియా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయినాథ్ సూరారం గ్రామానికి వెళ్లి వారి స్వగృహంలో షబ్బీర్ మియా పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నజీర్ పటేల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్టకాలంలో పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చి ఓదార్చారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సలావుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ విటల్, వార్డు సభ్యులు ఇలియాజ్, అంతయ్య, బిక్షపతి, యూసుఫొద్దీన్, తుల్జయ, మొగులయ్య గౌడ్, సంతోష్, ఆఫ్సర్ తదితరులు ఉన్నారు .

# రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల భవనం మంజూరు చెయ్యాలి

## గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలి



మంగపేట విజన్ ఆంధ్ర జూన్ 30 :ములుగు జిల్లా మంగపేట మండలంలోని నరసింహసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని శనగకుంట గిరిజన గ్రామంలో పాఠశాల భవనం లేక ఒకే గదిలో 43 మంది గిరిజన విద్యార్థులు కూర్చుంటూ చాలా ఇబ్బందులు పడుతున్నారు వెంటనే ప్రభుత్వం పాఠశాల భవనం నిర్మిచాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షులు తాటి నాగరాజు డిమాండ్ చేశారు ఒకే గదిలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు పాఠాలు బోధించాలన్న ఉపాధ్యాయులకు కూడా ఇబ్బందిగానే ఉంటుంది మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఒకటే ఆదివాసి గిరిజన గ్రామాలలో పాఠశాల భవనాలు త్రాగునీరు రోడ్ల నిర్మాణం సిసి రోడ్లు ఆర్ టి సి బస్సు డ్రైనేజీలు హెల్త్ కు సంబంధించినవి గ్రామాలలో మౌలిక సదుపాయాలు వసతులు గిరిజన గ్రామాల్లో అందే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం కానీ ప్రభుత్వం ఏర్పడిన కాడి నుండి గిరిజన గ్రామాల దుస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉంది తప్ప గిరిజన గ్రామాల అభివృద్ధిని పట్టించుకునే నాదుడే కరువు అయ్యాడు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క స్పందించి గిరిజన గ్రామాలలో పాఠశాల భవనం త్రాగునీరు రోడ్ల నిర్మాణం ఆర్టిసి బస్సు మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మన్య సీమ జిల్లా నాయకులు తోలేం సుధాకర్ ఆక తిరుమలరావు పాల్గొన్నారు.

## రేడియల్ రోడ్డుకు అయినాపూర్ గ్రామంలో ఎగ్జిట్ ఇవ్వాలి

**.... దోమ మండల బీసీ నాయకుడు గోవర్ధన్ ముదిరాజ్**

దోమ,జూన్ 30 (విజన్ ఆంధ్ర): శంషాబాద్ నుండి కొడంగల్ లోని ఇండస్ట్రియల్ వరకు వెళ్లే రేడియల్ రోడ్డుకు అయినాపూర్ గ్రామంలో ఎగ్జిట్ ఇవ్వాలని దోమ మండల బీసీ నాయకుడు గోవర్ధన్ ముదిరాజ్ అన్నారు. రెడియల్ రోడ్డుకు అత్యధికంగా అయినా పూర్ గ్రామంలోని 183 మంది రైతుల దగ్గర 53 ఎకరాల వ్యవసాయ భూమిని రైతులు నష్టపోతున్నారు. కావున ఐనాపూర్ గ్రామంలో ఎగ్జిట్ ఇవ్వడం వలన ఐనాపూర్ ప్రాంతంలో ఉన్న భూములకు పెద్ద ఎత్తున మార్కెట్ ధర వచ్చే అవకాశం ఉందని తమ భూములు కోల్పోయిన రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

# గాదిగూడలో బీఆర్ఎస్‌కు భారీ షాక్....

- కాంగ్రెస్ లో చేరిన ధాబా -బి సర్పంచ్ తో పాటు 30 మంది ముఖ్య నాయకులు
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

గాదిగూడ,జూన్ 29(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకు భారీ షాక్ సోమవారం గాదిగూడ మండలం ధాబా బి గ్రామ పంచాయతిలో మండల అధ్యక్షులు సిడం వామన్ అధ్యక్షణ ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.దాబా బి గ్రామ పంచాయతీ సర్పంచ్ కొడప కన్ను, ఉప సర్పంచ్ జుగ్నక లింభారావు,మాజీ సర్పంచ్ సోయం మాణిక్‌రావు,అర్జుని గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కినక షేడ్మారావు,భారీక్‌రావు,పెందూర్ సుదర్శన్‌తో పాటు దాదాపు 30 మంది ముఖ్య కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీని వీడిచి కుమురంభీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని ప్రతిపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్ వైపు విశ్వాసంతో వస్తున్నారని అన్నారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు ఉంటుందని అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆమె సూచించారు.పార్టీలో చేరిన నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజాసేవకు అంకితమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడాం వామన్,సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షురాలు పుష్పలత,మాజీ మండల అధ్యక్షుడు పరుశరాం, మారుస్కోలా లక్ష్మన్ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడప లచ్చు, కుంరం జైవంత్ రావ్,మాడావి భారత్, మెస్రం నాగోరావ్, సర్పంచులు,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.